# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 08

సంపుటి: 3 సంచిక: 4 | 22 ఆగస్టు, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


### ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూ సేకరణ

# ప్రారంభించండి...

- రెండు పార్ట్‌ల్లో ప్రగతిపై రోజువారీ సమీక్ష చేయాలి...
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో మార్పులకు సూచన
- భూ సేకరణలో పారదర్శకంగా వ్యవహరించాలి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్:

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు... పనుల పురోగతి ఏమిటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు... ఏం పురోగతి సాధించారు, దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి–ఆమన్‌గల్–షాద్ నగర్–చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి... సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# మహిళల్లో అభద్రత పోగొట్టేలా చర్యలు

- త్వరలో సీఎంకు సమగ్ర నివేదిక
- మహిళా భద్రతపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి సీతక్క
- ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మన టీ సేఫ్
- ఉమెన్ సేఫ్టి కోసం ప్రతి శాఖకు ప్రత్యేక నిధులు

12లో



హైదరాబాద్ :

దేశ వ్యాప్తంగా నెలకొని ఉన్న ఘటనల నేపథ్యంలో మహిళల్లో నెలకొని ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పిస్తామన్నారు. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలయితేనే మహిళలపై దాడులు తగ్గుతాయని పేర్కొన్నారు. మహిళా భద్రతపై సచివాలయంలో బుధవారం నాడు మంత్రి సీతక్క ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, మహిళా సహకార అభివృద్ధి కార్పోరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోబారాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమీషనర్ కాంతి వెస్లీ, ఉమేన్ సేఫ్టి డీజీ శిఖా గోయల్, ఐజీ రెమా రాజేశ్వరి, సీనియర్ మహిళా ఐఏఎస్ లు అనితా

# డ్రగ్స్ కు దూరంగా ఉండండి

డాక్టర్ జీ.మహేంద్ర కుమార్ రెడ్డి



"ప్రస్తుత పరిస్థితుల్లో హైద్రాబాదు పట్టణ విద్యార్థులు డ్రగ్స్ మరియు మద్యపానానికి దూరంగా ఉండటానికి లయన్స్ సంస్థ నిర్వహిస్తున్న రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ శిక్షణ కార్యక్రమం ఎంతైనా ఉపయోగ పడుతుందని " లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320%ూ% ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి , ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అన్నారు. శ్రీ భవిష్య ఇంటర్నేషనల్ స్కూల్, హస్తినాపురం, ప్రాంగణములో, అధినేత శ్రీ టీ. శ్రీనివాస రెడ్డి గారి సహకారంతో, లయన్స్ సంస్థ జిల్లా క్వెస్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లయన్ వీరమనేని మాధవ రావు నేతృత్వంలో 26 ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ ఇచ్చి, వారి ద్వారా 6,7,8 తరగతుల మూడు వేల విద్యార్థులకు వివిధ పాఠశాలల్లో బోధన చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో, శ్రీ టీ. శ్రీనివాస రెడ్డి , శ్రీ మైఖేల్, లయన్ మాధవ రావు, మాజీ జిల్లా గవర్నర్ లయన్ కందాళ గోవింద్ రాజ్, శాలివాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముప్పారపు శ్రీనివాస్, లయన్ వేణు పాల్గొన్నారు

# మంత్రి బొత్స ప్రమాణ స్వీకారం

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ మండలి చైర్మన్ మోషన్ రాజు తన చాంబర్‌లో బొత్స సత్యనారాయణతో ప్రమాణం చేయించారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ మంత్రి బొత్స ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమే. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు టీడీపీ–బీజేపీ–జనసేన కూటమి పోటీకి దూరంగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించిన నేపథ్యంలో వైసీపీ నుంచి బొత్స మాత్రమే బరిలో ఉండడంతో%ూ% ఆయన ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్. జగన్ ఎమ్మెల్సీ బొత్సకు అభినందనలు తెలిపారు. ప్రమాణానికి ముందు జగన్‌ను క్యాంపు కార్యాలయంలో బొత్స మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, ఎమ్మెల్యేలు ఆర్. మత్స్యలింగం, విశ్వేశ్వరరాజు, విశాఖ జెడ్పీ చైర్మన్ జల్లి సుభద్ర, మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాలనాయుడు, తీసుకొచ్చిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, అదీప్ రాజ్, భాగ్యలక్ష్మి. కడుబండి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, శోభా హైమావతి, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పలువురు ఉత్తరాంధ్ర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# సమగ్ర కుల గణన సాధన కోసం రేపు (నేడు) అఖిలపక్ష సమావేశం

అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలను ఆహ్వానించిన జాజుల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ రాష్ట్రంలో వెంటనే సమగ్ర కులగణను చేపట్టి స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలనే ప్రధాన డిమాండ్ తో రేపు 22వ తేదిన (నేడు) హైదరాబాదులోని సెంట్రల్ కోర్ట్ హెూటల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుండి అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు

నేడు హైదరాబాదులోని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి ప్రతినిధుల బృందం ఈ మేరకు అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలను కలిసి రేపు 22వ తేదిన జరిగే అఖిలపక్ష సమావేశానికి హాజరు కావలసిందిగా ఆహ్వానించారు బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజ్ గౌడ్, కో ఆర్డినేటర్ వేముల వెంకటేష్ వడ్డెరలతో కలిసి పిసిసి కార్యనిర్వాక అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు, టిఆర్ఎస్ పార్టీ నేతలు పొన్నాల లక్ష్మయ్య, వి శ్రీనివాస్ గౌడ్, బిజెపి పార్టీ నేతలు డాక్టర్ కే లక్ష్మణ్, ఈటల రాజేందర్, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం లతో పాటు సిపిఐ, సిపిఎం, టిడిపి జనసేన, డిఎస్పి, బిఎస్పి నేతలను కలిసి ఆహ్వానించినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు కులగణను చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తాము గత ఆరు నెలలుగా చేస్తున్న పోరాటానికి రాజకీయ మద్దతు కూడా గట్టడానికి, కులగననపై ఆయా రాజకీయ పార్టీల విధానాన్ని వెల్లడించడానికి రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలను, సామాజిక ఉద్యమ సంస్థలను, ప్రజా సంఘాలను, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలను ఆహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు రేపు (నేడు) జరిగే అఖిలపక్ష సమావేశంలో భవిష్యత్ కార్యాచరణను చర్చించి రాజకీయపరమైన విధాన నిర్ణయాలను ప్రకటిస్తామని బీసీ కులగణన ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగడతామని ఆయన తెలిపారు

బిసి ప్రతినిది బృందంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా, కార్యనిర్వాక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# జన్వాడ ఫామ్ హౌజ్ కేసులో హైకోర్టు ఆదేశం

హైదరాబాద్ : జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైడ్రా జీవో నెంబర్ 99నిబంధనల మేరకు నడుచుకోవాలని హైకోర్టు ఆదేశించింది. అన్ని డాక్యుమెంట్లు, సేల్ డీడ్ లు పరిశీలించాకే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. రాజకీయ కక్ష నేపథ్యంలో కేటీఆర్ లీజులో ఉన్న తన ఫామ్‌హౌజ్‌ను కూల్చివేస్తారని, స్టే ఇవ్వాలని ఫామ్‌హౌజ్ యాజమాని బద్వేల్ ప్రదీప్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై వాదనలు విన్న కోర్టు హైడ్రా జీవో నెంబర్ 99మేరకు నడుచుకోవాలని ఆదేశించింది. అంతకుముందు వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న న్యాయాధికారాలపైన, పరిధిపైన హైకోర్టు ప్రభుత్వానికి ప్రశ్నలు వేసింది. హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ప్రశ్నించింది. స్థల యజమానులు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారని, స్థానిక సంస్థల అనుమతితో నిర్మాణాలు జరుగుతాయని కోర్టు పేర్కొంది. 15–20 ఏళ్ల తర్వాత హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణమంటూ కూల్చివేయడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది.

# మట్టి గణపతిలనే పూజిద్దాం

సీఎం శాంతి కుమారి



హైదరాబాద్ ఆగష్టు 21

వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను %ఝ్రాజదీ% చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సచివాలయంలో ఆవిష్కరించారు, అటవిశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, TSPCB మెంబర్ కార్యదర్శి రవి, చిఫ్ ఇంజనీర్ రఘు, తదితరులు పాల్గొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసేన విగ్రహాల వలన పర్యావరణానికి ప్రమాదం ఉందని, వీటి స్థానంలో మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని సి.యస్ అన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలొ భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను GHMC పరిధి లో 1 లక్ష దానితో పాటు 32 జిల్లాలకు 64 వేలు అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు %ఝ్రాజదీ% నిర్వహించడం జరుగుతుందని సి.యస్ తెలిపారు, అవగాహన కార్యక్రమాలలొ భాగాంగ రాష్ట్ర వ్యాప్తంగ పర్యావరణ గణేష్ పోస్టర్లను ప్రదర్శన ఆటోట్రాలీ ల ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన, ప్రింట్ మరియు ఎలక్ట్రనిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు %ఝ్రాజదీ% సిద్దమౌతుంది మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిరక్షణ పై పాఠశాలలో, కళాశాలల్లో క్వీజ్ కార్యక్రమాలు నిర్వహించడం, చేతి వృత్తిల వారికి మట్టి విగ్రహలు తయారిపై శిక్షణ.

GHMC పరిధి లో ఆటోల వెనుక, పోస్టర్ల ప్రదర్శన, బస్టాప్ లలో హెూర్డింగ్ లు నగర ప్రధాన కూడలిల వద్ద మట్టి గణపతుల పై పెద్ద ఎత్తున షార్ట్ ఫిలిం ఆడియో క్లిప్ ల ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, మట్టి గణేష్ ల ద్వారా పర్యావరణ పరిరక్షణ పై కళాజాత కూడ నిర్వహించడం జరుగుతుంది.

# లిక్కర్ స్కామ్‌లో సీబీఐ కేసు విచారణ వాయిదా.




ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం విచారణ కొనసాగించింది. ఈ విచారణకు తీహార్ జైలు నుంచి బీఆరెస్ ఎమ్మెల్సీ కవితతో పాటు ఇతర నిందితులు వర్చువల్‌గా హాజరయ్యారు. కోర్టు తదుపరి విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది. మరోవైపు సుప్రీంకోర్టులో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ఈనెల 27న విచారణ జరుగనుంది. ఈ కేసులో ఈడీ కౌంటర్ దాఖలు చేసేందుకు ఈ నెల 23వరకు న్యాయస్థానం సమయమిచ్చింది. లిక్కర్ కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్టు చేయగా, తీహార్ జైలులో ఏప్రిల్ 24న సీబీఐ అరెస్టు చేసింది. కవిత బెయిల్ ప్రయత్నాల్లో భాగంగా సుప్రీంకోర్టులో జరిగే విచారణ కీలకంగా మారింది.

# ఎంపీ ఎమ్మెల్యేగా మారిండు, ఎమ్మెల్యే ఎంపీగా మారిండు కానీ ఇద్దరి వలన దుబ్బాక అభివృద్ధి మారలే

**-దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి తో సాధ్యం**

**-దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**



దుబ్బాక:ఆగస్టు21,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా బోరు వేయడానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ, అక్బర్ పేట భూంపల్లి మండలంలోని బొప్పాపూర్, ఏనగుర్తి, చౌదర్పల్లి, భూంపల్లి, చిట్టాపూర్, చిన్న నిజంపేట, తాళ్లపల్లి గ్రామాలలో తాగునీటి సమస్య ఉందని తెలుపగానే స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా 8 బోర్లకు మంజూరు ఇచ్చినందుకు చెరుకు శ్రీనివాస్ రెడ్డికి అక్బర్ పేట భూంపల్లి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. 8 బోర్లలో నీళ్లు రావడం చాలా సంతోషకర విషయం అని తెలిపారు. గతంలో ఎంపీగా పనిచేసిన కొత్త ప్రభాకర్ రెడ్డి నేడు ఎమ్మెల్యేగా మారిండు, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన రఘునందన్ రావు ఎంపీగా మారిండు కానీ దుబ్బాక అభివృద్ధి మారలేదని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. దుబ్బాక అభివృద్ధి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తోనే సాధ్యమైతుందని తెలిపారు. దుబ్బాక అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అని తెలిపారు. దుబ్బాక అభివృద్ధి కోసం కంకణ బద్దుడై పనిచేస్తున్న నాయకుడు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అని తెలియజేశారు. రానున్న రోజుల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాకను అభివృద్ధి పథంలో ముందు ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టెలికాం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుల యాదగిరి ముదిరాజ్, గోపరి రమేష్, గోపరి రాజయ్య, వేల్పుల కనకరాజు, పెద్దరాజు మల్లయ్య, గోపరి దయాకర్, గోపరి సుధాకర్, గోపరి రాజయ్య, గోపరి చంద్రయ్య, వేల్పుల నాగరాజ్, చింతల రాజగోపాల్, గోషిక రాములు, అందోల్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ పదరం మండలం బంద్ విజయవంతం.



తెలంగాణ కెరటం నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదారం మండలంలో మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బంద్ మండలంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మాల మహా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు 341 ఆర్టికల్ ను ధిక్కరించి రాజకీయ నీడలో సుప్రీంకోర్టు న్యాయవాదులు మోడీకి మోకరిల్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఈరోజు ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మాల మహానాడు భారత్ బంద్ పిలుపునివ్వడం జరిగిందని. అందులో భాగంగానే నాగర్ కర్నూలు జిల్లా పదరా మండల కేంద్రంలో బందుకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగాన్ని కాపాడాల్సింది పోయి రాజకీయ నాయకుల కీలుబొమ్మల తయారైనటువంటి న్యాయమూర్తులు వారిచ్చిన తీరుకు వ్యతిరేకంగా పదర మండల కేంద్రంలో వ్యాపార సంఘాలు, ప్రైవేటు స్కూలు, ప్రభుత్వ కార్యాలయాలు, సంపూర్ణంగా బంద్ పాటించాయని, అనంతరం మాల మహానాడు నాయకులు మండల తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మన రాష్ట్ర నాయకులు ఎనుపోతుల అనిల్ , జిల్లా నాయకులు మద్దెల ఆనంద్, అదే విధంగా పదర మండల నాయకులు పోగుల రాయుడు పెరుముల ప్రేమ్ సాగర్ ,గెంటెల గోపాల్ ,గెంటెల సుబ్బదాస్ , అద్దంకి వెంకటేశ్వర్ , గాజుల చిన్న రాములు, గాజుల లక్ష్మయ్య, మద్దెల అజిత్ కుమార్ , పెరుముల సాయి ,పోగుల నాగరాజు , గంటల చిన్న సుబ్బదాను ,తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100 కాల్ కు వెంటనే స్పందించి కిడ్నాప్ అయిన అమ్మాయిని కాపాడిన మద్దూర్ పోలీసులు



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి చేర్యాల సీఐ ఎల్. శ్రీను వివరాలు తెలియపరుస్తూ తీగల రాజశేఖర్ రెడ్డి వయస్సు 30 సంవత్సరములు నివాసం గూగుల్లపల్లి గ్రామం, మండలం ఏటూరు నాగారం, జిల్లా ములుగు, నాలీబాల శిరీష తండ్రి చందర్ రావు, వయస్సు 23 సంవత్సరాలు గ్రామం ఎర్రబెల్లి, మండలం వెళర్, మండలము హన్మకొండ, పై ఇరువురు హైదరాబాద్ కుకట్పల్లిలోని ఆస్పిరో ఫార్మసిటికల్స్ కంపెనీలో పని చేస్తున్నారు అతను నిన్న తేదీ: 20-08-2024 నాడు రాజశేఖర్ రెడ్డి, అమ్మాయికి మాయ మాటలు చెప్పి భయభ్రాంతులకు గురిచేసి కిడ్నాప్ చేసుకొని మద్దూరు మండలం జల్లగూడెం గ్రామానికి తన స్నేహితుని ఇంటికి తీసుకొని వచ్చినాడు, రాజశేఖర్ రెడ్డి ప్రవర్తనలో మార్పు గమనించిన అమ్మాయి ఈరోజు ఉదయం 7 గంటలకు డయల్ 100 కు కాల్ చేసి తనను కిడ్నాప్ చేసినాడని తెలుపగా డయల్ 100 కాల్ చేయగా వెంటనే స్పందించిన మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, ఏఎస్ఐ జగదీశ్వర్ హుటాహుటిన గ్రామానికి వెళ్లి ఇరువురిని పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చినారు. విచారణ జరుపగా కూకట్పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు తెలుసుకొని కూకట్పల్లి పోలీసులకు అప్పగించడం జరిగింది. డయల్ 100 కాల్ కు వెంటనే రెస్పాండ్ అయి కిడ్నాప్ అయినా అమ్మాయిని కాపాడినందుకు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, మద్దూర్ ఎస్ఐ మరియు ఏఎస్ఐని అభినందించారు.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని స్థానిక వివేకానంద విద్యాలయంలో విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మాదక ద్రవ్యాలు వాడటం వల్ల జరిగే అనర్థాలు,నష్టాలు,తదనంతర ఆరోగ్య ప్రభావాలపై విద్యార్థులకు వివరించారు. ఎస్ ఐ.బాల్ రెడ్డి, ఏ ఎస్ ఐ మల్లికార్జున్ గార్లు మాట్లాడుతూ చిన్న వయసు నుంచే ఇటువంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వల్ల భవిష్యత్తుకు మంచి పునాది వేయవచ్చని వివరించారు. స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమ్మన్న గారి రామ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# మద్దూరు నూతన ఎస్సైని కలిసిన పూర్ణ




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి/మద్దూరు ఆగస్టు 21: సిద్దిపేట జిల్లా మద్దూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన షేక్ మహబూబ్ ను ధూళిమిట్ట మండల కేంద్రానికి చెందిన, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నాచగొని పూర్ణచందు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో ప్రజలందరూ సహకరించాలని తెలిపారు.నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ తనదైన శైలిలో శాంతి భద్రతలను నెలకొల్పాలని చందు గౌడ్ ఆకాంక్షించారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషిస్తుందని చందు గౌడ్ పేర్కొన్నారు. పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

# భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు.

**-ఉత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ అనురాధ.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని 7వ వార్డులోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సి బి ఎం చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ పాల్గొని మహిళలతో పాటు బోనం కుండ ను తలపై పెట్టుకుని పోచమ్మ తల్లి అమ్మవారి గుడిని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు స్థానిక కౌన్సిలర్లు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు, కార్యకర్తలు, ప్రజలు,భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో నిందితుడు అరెస్ట్

**-త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్‌లి**

**-మూడు సంవత్సరాల పాపను అత్యాచారం చేసిన నిందితుడులి**

**-24 గంటలలోపు అరెస్టుచేసిన జ్యుడీషియల్ రిమాండ్ తరలింపులి**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి నిందితుని వివరాలు అజయ్, వయస్సు 30 సంవత్సరాలు, వృత్తి పెయింటర్, గ్రామం రసూల్ పుర, గోరఖ్ పూర్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కేసు వివరాలు తెలియపరుస్తూ సిద్దిపేట పట్టణం మైత్రివనం నందు నిర్మిస్తున్న గో గ్రీన్ అపార్ట్మెంట్ నందు నేపాల్ కు చెందిన వ్యక్తి వాచ్ మెన్ గా పని చేస్తూ తన భార్య, మనవరాలితో (కొడుకు కూతురు) నివాసం ఉంటున్నాడు. తేది: 19.08.2024 నాడు మధ్యాహ్నం అందాజ 12.00 గంటల సమయంలో అదే అపార్ట్మెంట్ నందు పెయింటింగ్ పని చేయుచున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గోరఖ్ పూర్ జిల్లా రసూల్ పురా గ్రామనికి చెందిన అజయ్, అనే వ్యక్తి వాచ్ మెన్ యొక్క (03) సంవత్సరాల వయస్సు గల మనుమరాలిని అడిస్తానని చెప్పి తన రూంలోకి తీసుకపోయి అత్యాచారం చేయగా పాప ఏడుస్తుండడంతో వాచ్ మెన్ వెళ్ళి చూసి మనవరాలిని ఎత్తుకొని వెంటనే పోలీసులకు సమాచారం అందించగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పూర్తి విచారణ జరిపి పాపను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది.పై సంఘటన విషయంలో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి కేసు పరిశోధనలో భాగంగా పై నిందితున్ని తేదీ: 20-08-2024 పొన్నాల బ్రిడ్జ్ వద్ద ఏదైన వాహనం ఎక్కడానికి నిలబడి ఉండగా పట్టుకోని విచారించి అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.చికిత్స పొందుతున్న పాప ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది, ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని డాక్టర్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, త్వరగా అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి టెక్నికల్ మరియు ఫారెన్సిస్ ల్యాబ్ రిపోర్ట్స్ త్వరగా తెప్పించి కేసులో త్వరగా చార్జిషీట్ వేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ట్రాయల్ నిర్వహించి బాధితురాలు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# మెడల్ సాధించిన బాడీ బిల్డర్ శ్రీకాంత్ కు సన్మానం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: బాడీ బిల్డింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించిన రామాయంపేట పట్టణానికి చెందిన శ్రీకాంత్ ను స్థానికులు సన్మానించారు.ఈనెల 17న శంషాబాద్ లో జరిగిన ఐ సి ఎన్ ఇంటర్నేషనల్ షోలో ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీకాంత్ ట్రైనర్ గా ఉన్న ఫైట్ టు ఫిట్ జిమ్ లో ఆయన ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పుట్టి రాజు,జర్నలిస్ట్ నాయకులు బసనపల్లి మల్లేశం, డాక్టర్ సతీష్,టిఆర్ఎస్ నాయకుడు స్వామిలు మాట్లాడుతూ శ్రీకాంత్ బాడీ బిల్డింగ్ లో ప్రతి చూపడం రామాయంపేటకు గర్వకారణం అని అన్నారు.ఎంత సంపాదించిన,సంతోషంగా ఉండాలంటే,ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవితం గడపాలంటే వ్యాయామం తప్పనిసరి అని అన్నారు. అలాంటి వ్యాయామంలో అత్యున్నతమైన శిక్షణ ఇస్తున్న శ్రీకాంత్ అభినందనీయుడన్నారు. పతాక విజేత శ్రీకాంత్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన గురువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వ్యాయామశాల,బాడీ బిల్డింగ్ అభివృద్ధికి స్థానికులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాసుల లింగం, పూర్ణచందర్, శ్రీశైలం,శ్రీనివాస్, చంద్రశేఖర్, సంతోష్, ప్రసాద్, రంజిత్, గట్టు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రైతులపై వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీ కి నిరసనగా రేపు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు...

**-జిల్లా బీఆర్ఏస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ....**



తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి ఆగస్ట్ 21 రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో భారత రాష్ట్ర సమితి తరఫున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు.జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యం లో నిరసన తెలపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చరు. పెద్ద సంఖ్యలో రైతన్నలు హాజరవ్వాలని కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే%ా% మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదు కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆయోమయానికి, ఆవేదనకు గురి చేయటమేమిటనీ కేటీఆర్ ప్రశ్నించారు... రేపు జిల్లా కేంద్రం లో కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హాజరుకానున్నారు.

# రెండు లక్షల రుణమాఫీ ని రైతులందరికీ అమలు చేయాలి


**-ఏ ఐ పి కే ఎస్. ఆధ్వర్యంలో బ్యాంకు ముందు ధర్నా.**

**-లేదంటే రైతుల ఆధ్వర్యంలో భారీ ధర్నాలకు అధికారం పెడతాం. నాయకులు భగవంతుడు**




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి రెండు లక్షల రుణమాఫీ పథకం పట్టా పుస్తకం కలిగిన రైతులందరికీ అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో ఎస్ బి ఐ మక్తల్ దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఎ ఐ పి కె యస్ నాయకులు గోపాల అధ్యక్షత వహించగా ఎ ఐ పి కె యస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకుల యస్ కిరణ్, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ లు మద్దతు తెలిపి ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ని చేపడతామని వాగ్దానం ఇచ్చి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రుణమాఫీని మూడు విడతలగా చేపట్టిందని అన్నారు. మొదటి విడతలో లిస్టులలో పేర్లు వచ్చిన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేటికీ డబ్బులు జమ కావడం లేదని అని అన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పంటలు వండికించుకునే టైంలో బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అటు పంటలు నాశనం చేసుకునే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని ధ్వజమెత్తారు. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీని వర్తింపజేయాలని కోరారు. రేషన్ కార్డు కుటుంబ నిర్ధారణను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల పైగా ఉన్న రుణాన్ని రెండు లక్షల వరకు మాఫీ చేసి మిగతా డబ్బులు రైతులతో కట్టించుకునే విధంగా జీవో తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. రుణమాఫీ కావడానికి ప్రభుత్వ అధికారులు బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రైతులను ఇబ్బందులకు గురి చేయరాదని కోరారు. ఆన్లైన్ తప్పుల పేరుతో, బ్యాంక్ ఖాతాలు ఆగిపోయినావి అని నెపంతో నారాయణపేట జిల్లాలో పదివేల ఖాతాల్లో రుణమాఫీ పైకం జమ కాలేదని తెలిపారు.ఈ కార్యక్రమంల్లో రైతులు సంజీవ, బాలకృష్ణ, శివ, అమ్రేష్, పోగుల మల్లప్ప, అశోక్ ఆశప్ప, ఎల్లమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# రామాయంపేట మున్సిపాలిటీ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రామయంపేట బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రామాయంపేట బందుకు పిలుపునివ్వడం జరిగింది. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బందుకు పిలుపునివ్వడం జరిగింది. 22- 08-2024 గురువారం రోజున రామయంపేట సంపూర్ణ బంద్ కు వ్యాపార,వాణిజ్య,విద్య,యువ నాయకులు, వివిధ పార్టీ నాయకులు అందరు సహకరించి విజయవంతం చేయగలరని హిందూ ఐక్యవేదిక రామాయంపేట మున్సిపాలిటీ తరఫున కోరుతున్నాము.

# రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**-మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పిలుపు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు 22-08-2024 గురువారం ఉదయం 9:30 నిమిషాలకు మెదక్ పట్టణంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, నాయకుడు కాంతరెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొననున్నారు. ఈ ధర్నాలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# జాతీయ వృద్ధుల దినోత్సవం

**-ఎమ్మెల్యేను కలిసిన రిటైర్డ్ ఎంప్లాయిస్.**



తెలంగాణ కెరటం మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి. నేషనల్ సిటిజన్స్ డే ను పురస్కరించుకొని, మక్తల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు బి .గోపాలం, కార్యదర్శి బి. భాస్కర్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి మందిరంలో 70 సంవత్సరాలు పైబడిన సిద్ధి రాములు, వెంకట్ రెడ్డి, తులసప్ప ,వాస్తు కృష్ణయ్య, కిష్టయ్య గౌడ్ లను ఘనంగా సన్మానించారు .అధ్యక్షుడు బి. గోపాలం మాట్లాడుతూ నేషనల్ సిటిజన్ డే ను అమెరికా మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ 1888 ఆగస్టు 19 ప్రారంభించారని, మన దేశంలో ప్రతి సంవత్సరము ఆగస్టు 21న జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా జరుపుకొని ,మన వృద్ధులను గౌరవించుకోవాలని, మన తాతలను ,అవ్వలను, మామలను, అత్తలను గౌరవించి, వారికి గల అనుభవాన్ని ,పరిజ్ఞానాన్ని, విజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ,మన తల్లిదండ్రులు వృద్ధులైన తర్వాత వారిని ప్రేమించి, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవ చేయాలని, మన వృద్ధులను మనం ఉన్నంతవరకు ప్రేమ అనురాగాలు పంచాలని, ఈ రోజుల్లో తమ కొడుకులు తమ తల్లిదండ్రులైన వృద్ధులను వృద్ధాశ్రమంలో ఉంచుతున్నారని, అది సరైన పద్ధతి కాదని అందరు కూడా తప్పకుండా మనకు జన్మనిచ్చిన వృద్ధులను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది అని బి. గోపాలం తెలిపారు .ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, సయ్యద్ మౌలానా ,మల్లికార్జున్, జగదీష్, 20 మంది సభ్యులు పాల్గొన్నారు. అలాగే రిటైర్డ్ ఎంప్లాయిస్ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి పెన్షనర్స్ సంఘానికి 300 గజాల కేటాయించాలని విన్నవించుకోగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా 15 రోజుల్లో స్థలాన్ని కేటాయించి, భవనాన్ని నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్ ,సయ్యద్ మౌలానా, కిష్టయ్య గౌడ్ ,మల్లికార్జున్, నరసింహులు గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘ తరఫున ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారికి బి.గోపాలం, బి. భాస్కర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్పీ ఆఫీసు వద్ద జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో గుర్తించిన వాహనాలను వేలంపాట వేయడం జరిగింది.

**-వేలం పాటలో వాహనాలకు ఆరు లక్షల 95 వేల రూపాయలు వచ్చినట్లు తెలిపారు.**
**-జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.**





తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో గుర్తించినటువంటి (103), వాహనాలకు వేలం పాట నిర్వహించడమైనదని ఇట్టి బహిరంగ వేలం పాటలో 66 మంది పాల్గొన్నారని, ఇట్టి వాహనాలు వ్యక్తిగత వాడుకకు నిషేదమని పేర్కొన్నారు.ఈ వేలం పాటలో మొత్తం103 వాహనాలను 4 భాగాలుగా విభజించి మొదటి భాగంలో 31 వాహనాలను, రెండవ భాగంలో 31 వాహనాలను,మూడవ భాగంలో 31 వాహనాలను,నాలుగవ భాగంలో 10 వాహనాలగా వేలం వేయడం జరిగినది. వొందటి భాగంలోని 31 వాహనాలను వేలం పాటదారులు 1,45,000/- రూపాయలకు సొంతం చేసుకున్నారు, రెండవ భాగంలోని 31 వాహనాలను వేలం పాటదారులు 1,85,000/- రూపాయలకు సొంతం చేసుకున్నారు. మూడవ భాగంలోని 31 వాహనాలను వేలం పాటదారులు 2,00,000/- రూపాయలకు సొంతం చేసుకున్నారు, నాలుగవ భాగంలోని 10 వాహనాలను వేలం పాటదారులు 1,65,000/- రూపాయలకు సొంతం చేసుకున్నారు, ఈ 103 వాహనాలకు గాను వేలం పాటలో 6,95,000/- రూపాయలు వచ్చాయని ఇట్టి డబ్బులను ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసినారు.ఈ కార్యక్రమ నిర్వహణలో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ మహేందర్, సాయుధ ధల డి.ఎస్.పి.రంగ నాయక్,ఆర్.ఐ. శైలేందర్,మెదక్ రూరల్ సి.ఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఎస్.ఐ.లు నరేష్ ,భవానీ కుమార్,మహిపాల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి బందును విజయవంతం చేయండి.


**-జిన్నారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాయి కోటి రాజేష్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: నేడు 22-08-2024 తేదీన గురువారం ఉదయం 9:30లకు పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల బస్ స్టాండ్ చౌరస్తా ప్రాంగణంలో రైతు రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ స్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు,బి.అర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల బస్ స్టాండ్ చౌరస్తా ప్రాంగణంలో భారత రాష్ట్ర సమితి తరపున ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కావున నియోజకవర్గ లో రుణమాఫీ ప్రయోజనం పొందని రైతన్నలు తో పాటు,రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ గారు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు,సొసైటీ చైర్మన్ లు, సొసైటీ డైరెక్టర్లు,మాజీ కో ఆప్షన్ సభ్యులు,మాజీ గుడి చైర్మన్ లు, గుడి డైరెక్టర్లు,భిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, భిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు,భిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, భిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు హాజరుకావాలని జిన్నారం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నాయి కోటి రాజేష్ కోరారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎంలను గౌడౌన్ కు తరలింపు ప్రక్రియ పూర్తి,

**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): ఇటీవల నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో వినియోగించిన నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 885 ఈవీఎంలను తిరిగి జిల్లా కేంద్రంలోని ఈవీయం గోడౌన్ కు తరలించారు.పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసి 50 రోజులు పూర్తయినందున.ఈ ఎన్నికపై రాజకీయంగా ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. దీంతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ సందర్శించారు.అక్కడి స్ట్రాంగ్ రూం తాళాలు తెరిపించారు.అందులో భద్రపరిచిన ఆయా నియోజకవర్గాల ఈవీఎంలను పరిశీలించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల వారి సమక్షంలోనే వాటిని కలెక్టరేట్ కు దగ్గరలో గల ఈవీఎం గోడౌన్కు తరలించి అక్కడ భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రతినిధిగా హబీబ్, పార్లమెంట్ ఎన్నికలో పోటీ చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి గడ్డం విజయ్, టిడిపి పార్టీ తరఫున బాలకృష్ణ, వైయస్సార్ పార్టీ తరఫున హుస్సేన్, బి ఎస్ పి పార్టీ తరపున రామకృష్ణ, ఎన్నికల విభాగపు సుపరిండెంట్ జాకీర్ అలీ, ఎలక్షన్ డిటి రఘు తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం, పట్టించుకోని మున్సిపల్ అధికారులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ ముందు భాగంలో పెద్ద డ్రైనేజీ కాలువ నిర్మించారు. డ్రైనేజీ కాల్వకు రక్షణ కూడా లేకుండా ఉండడంతో వృద్ధులకు పిల్లలకు ప్రమాదం పొంచి ఉంది పొరపాటున ఆటో అటుగా వెళ్లాలంటే భయపడుతున్నారు. ఎన్నో రోజులుగా డ్రైనేజీ నిర్మించారు. కానీ రక్షణ కూడా నిర్మించలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చిన్నారులు గాని, వృద్ధులు గాని, డ్రైనేజీలో పడితే ఎవరు బాధ్యులని మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. వెంటనే పెద్ద డ్రైనేజీ కి ఇటువైపులో అటువైపున రక్షణ కూడా నిర్మించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సాడిగె మహేష్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,21 : భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కోరుట్ల పట్టణానికి చెందిన సాడిగే మహేష్ ను నియమించినట్లు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన సాడిగే మహేష్ గతంలో కోరుట్ల పట్టణ బీజేవైఎం అధ్యక్షులుగా, జగిత్యాల జిల్లా కార్యదర్శిగా పార్టీకి సేవలు అందించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ బీజేవైఎం పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# పిట్లంలో భారత్ బంద్ విజయవంతం



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 21 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో బుధవారం నాడు ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ నిర్వహించిన భారత్ బంద్ విజయవంతమైంది. ఉదయం నుండి ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వ సంస్థలు, వాణిజ్య సంస్థలు, ప్రైవేటు విద్యాసంస్థలు అన్ని మూసివేసి బందులో పాల్గొన్నాయి. బందును విజయవంతం చేసినందుకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు చెటారి బాలరాజ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు భూమయ్య, గైని రాజు, హరీష్ ,ప్రశాంత్, బన్నీ, సంజీవ్, కృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి








తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 21 పరిగి మండలం చిట్యాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్రి నారాయణరెడ్డి మరణించడంతో నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి తెరాస నాయకుల...

# వివాహా వేడుకల్లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 21 దోమ మండలం దిర్సంపల్లి గ్రామానికి చెందిన భరత్/లావణ్య వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వదువు వరులను ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఎక్స వైస్ ఎంపీపీ మల్లేశం , సంతోష్ తదితరులు పాల్గొన్నారు...

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కొరకు ప్రత్యేక బృందాల పర్యవేక్షణ.

**-ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి,**
**-ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి,**
**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): నాగర్ కర్నూలు జిల్లాలో నాన్ లేఅవుట్ భూముల క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న అవుట్ ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియకు పర్యవేక్షణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల కమబద్రీకరణపై రెవిన్యూ, పంచాయతీరాజ్, సాగునీటిపారుదల, మున్సిపల్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు ఈ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని, దరఖాస్తులు న్యాయ బద్ధంగా ఉన్న వాటిని గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వానికి నష్టం వాటిల్లకుండా భూముల రెగ్యులరైజ్ కు పూర్తిస్థాయి పత్రాలు న్యాయబద్ధంగా ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 2020 సంవత్సరం నాటికి దరఖాస్తు చేసుకున్న 67,603 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యటించి న్యాయబద్ధమైన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయితీల పరిధి స్థాయిలో 23,609 దరఖాస్తులు నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 43,994 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు జిల్లా స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధి విధానాలను అనుసరించి న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగ వద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. గ్రామ, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి,ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సి.జి.జి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసే సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే పూర్తిస్థాయి పత్రాల కోసం దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని తెలిపారు.ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందాలు, క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేయాలని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా, చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం రేపటి నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని , బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లాస్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పలు అధికారులు తమ సందేహాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వారి సందేహాలను నివృత్తి చేశారు. పర్యవేక్షణ బృందాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్ఆర్ఎస్ విధివిధానాలను దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్రావు, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి శేఖర్, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జూకల్ నియోజకవర్గంలో ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని ధర్నా: జూకల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు సండే



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 21 ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురువారం నాడు జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాల లో రైతు రుణమాఫీ ధర్నా చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు సండే ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల నుండి రైతులు పెద్ద మొత్తంలో హాజరయ్యేటట్లు పాల్గొనాలని ఆయన కోరారు. ధర్నాలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సిపిఐ నాగర్కర్నూల్ జిల్లా సమితి సభ్యులుగా ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): భారత కమ్యూనిస్టు పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా లక్ష్మాచారి భవన్ లో బుధవారం నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు.అందులో భాగంగా సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గం సభ్యులు మరియు కౌన్సిల్ సభ్యులు ఏఐఎస్ఎఫ్ నాగర్కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ ని జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన బల్మూల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు ప్రత్యేకంగా, నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుండి ఆ సమస్యను పరిష్కరించేంత వరకు పోరాడుతున్నారు తెలియజేస్తూ, నాగర్ కర్నూల్ జిల్లాలలో చాలా సమస్యలు ఉన్నాయని, ప్రత్యేకంగా విద్యార్థులు, మహిళలు, యువకులు, సాధారణమైన ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు వారి సమస్యలుపరిష్కరించేంతవరకు నిరంతరం పోరాడుతమని అన్నారు.

## తడ్కల్ గ్రామంలో ఫీవర్ సర్వే: డాక్టర్ భగవాన్



తెలంగాణ కెరటం :కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 21 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో బుధవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ఫీవర్ సర్వే నిర్వహించనున్నట్టు డాక్టర్ భగవాన్, కార్యదర్శి జ్ఞాన్ దేవ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏఎన్ఎంలు ఇంటింటికీ వచ్చి సర్వే చేస్తారని, ఇంటికి వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు.

# నాగల్గిద్దా వ్యవసాయాధికారిగా ప్రవీణ్



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్ట్ 21) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగ ల్గిద్దా మండల నూతన వ్యవసాయాధి కారిగా ప్రవీణ్ నియమితులయ్యారు. ఆయన పదవీబాధ్యతలు స్వీకరించారు. నాగలిద్దా మండల వ్యవసాయాధికారిగా విధులు నిర్వహించిన వెంకటేశం బదిలీపై నారాయణఖేడు వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వ్యవసా యాధికారి ప్రవీణ్ కి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల మెంబర్ అందె అశోక్**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 21: విద్యార్థులను తీర్చిదిద్దే నిర్దేశకులు కేవలం ఉపాధ్యాయులేనని జడ్పీ హెచ్ఎం ఎం. అయిలయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మెడిచేల్మి అయోధ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల మెంబర్ అందె అశోక్ లు అన్నారు. బుధవారం ఆకునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆకునూరు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎన్నో విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల మనసును చూరగొని పాఠశాలకే వన్నెతెచ్చారని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో వారు బదిలీపై వెళ్లే పాఠశాలల్లోనూ విద్యార్థులకు మరింత సేవలు అందించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు పొంది ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు తాటికొండ యాదయ్య, అక్కనపల్లి ఇంద్రసేన రెడ్డి, గొంటి బుచ్చయ్య, ఉప్పల భాస్కర్, సందిటి సులోచన, కామిడి రత్నమాల కు శాలువా కప్పి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం హెచ్ ఎంగా పదోన్నతి పొందిన అయోధ్యను, బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోళ్ల రాజేశ్వరి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్లు కొంక శశిధర్, నాగమల్ల కృష్ణమూర్తి, రిటైర్డ్ ఉపాధ్యాయులు టీ. వీ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి, రాధాబాయ్, సమ్మయ్య, రాజయ్య, నరేష్, ప్రేమ్ కుమార్, సరోజిని, భవాని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

**-కరపత్రం విడుదల సందర్భంగా పిలుపునిచ్చిన చీలాపూర్ మాజీ సర్పంచ్ రావుల మొండయ్య ముదిరాజ్**



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 21 : ఈ నెల 25వ తేదీ, ఆదివారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ కొరివి కృష్ణ ముదిరాజ్ చౌరస్తాలో ఆవిష్కరించబోయే హైదరాబాద్ నగర తొలి మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణకు సిద్దిపేట జిల్లా నలుమూలల నుంచి ముదిరాజులు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన బహుజనులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని చీలాపూర్ మాజీ సర్పంచ్ రావుల మొండయ్య ముదిరాజ్ కోరారు. బెజ్జంకి మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయ ఆవరణలో బుధవారం రోజు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రంను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్బంగా రావుల మొండయ్య మరియు ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ, కొరివి కృష్ణ స్వామి 1922వ సంవత్సరంలోనే ముదిరాజ్ మహాసభ అనే సంఘాన్ని ఏర్పాటు చేసి నిజాం హయాంలో ముదిరాజులందరిని ఏకం చేసినటువంటి మొట్టమొదటి వ్యక్తి అని, హైదరాబాద్ నగర తొలి మేయర్ గా ఉన్నటువంటి సమయంలో హైదరాబాద్ నగరానికి టౌన్ ప్లాన్ ను అందించినటువంటి గొప్ప మహనీయుడని, ఆయన విగ్రహాన్ని సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైనటువంటి విషయమని, ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొరివి కృష్ణ స్వామి జిల్లా సేవాసమితి నాయకులు బోనాల శ్రీనివాస్ ముదిరాజ్, బెజ్జంకి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రావుల కనకయ్య ముదిరాజ్, కొరివి కృష్ణస్వామి సేవ సమితి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొరివి తిరుపతి ముదిరాజ్, బెజ్జంకి టౌన్ యూత్ అధ్యక్షులు రావుల ప్రశాంత్ ముదిరాజ్, అట్ల శ్రీకాంత్ ముదిరాజ్, దేవనబోయిన సంతోష్ ముదిరాజ్, జెట్టిఅర్జున్ ముదిరాజ్, జెట్టి రమేష్ ముదిరాజ్, జెట్టి మహేష్ ముదిరాజ్, జెట్టి చంద్రయ్య, ముదిరాజ్, జెట్టి శీను ముదిరాజ్, కోడూరు రాజయ్య ముదిరాజ్, కొమురయ్య ముదిరాజ్, రావుల శివ ముదిరాజ్, రావుల మహేష్ ముదిరాజ్, రావుల రాజు ముదిరాజ్ ,పండుగ రాజేశం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా భారత్ బంద్ లో పాల్గొన్న మాల మహానాడు నేతలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): భారతదేశంలోని అన్ని దళిత సంఘాలు దళిత పార్టీలు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పుకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించారు అందులో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో మాల మహానాడు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పాతుకుల శ్రీశైలం మాట్లాడుతూ ఆర్టికల్ 341 రాష్ట్రపతి, గవర్నర్ అందరూ తరఫున అసెంబ్లీల తీర్మానాలు చేసి పార్లమెంట్లో చర్చ జరిగిన తర్వాతనే వర్గీకరణ పై మాట్లాడాల్సి ఉంటుంది కానీ నరేంద్ర మోడీ తన పదవి కాపాడు కోసం సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తన ఇన్ ఫ్లేస్ ద్వారా వర్గీకరణను చేయించినట్టు స్పష్టంగా తెలుస్తున్నది ఏ1 తెలంగాణలో లేరు డి1 తెలంగాణలో లేరు బి గ్రూపు మాదిగకు 7+2=9 అవుతున్నది ఇది అన్యాయం కాదా నేటి రాజకీయా ఉద్యోగా, దళిత బందులో కానీ మాదిగలే ముందున్నారు. రిజర్వేషన్స్ 25% కి పెంచాల్సిన అవసరం ఉంధి. మాల మాదిగలిద్దరూ వివక్షతను సమాజంలో ఎదుర్కొంటున్నారు. ఎస్టీ ల తో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం, ఈ కార్యక్రమంలో పి. శ్యాంసుందర్, జె వెంకటేష, కిన్నెర పాండు, బి. ఆనంద్ ,రాజేష్, పిల్లి, వెంకటస్వామి, రఘుపతి రాజేష్, గణేష్, పర్వతాలు, సైదులు, మల్లయ్య, స్వామి,

# యు డైస్ ప్లస్ ద్వారా విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల వివరాలు అప్డేట్ చేయాలి: మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్



తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 21 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యు డైస్ ప్లస్ ద్వారా విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల వివరాలు అప్డేట్ చేయాలని, విద్యార్థులకు ప్రారంభ పరీక్ష నిర్వహించి, దానికి అనుగుణంగా విద్య ప్రమాణాలు సాధించే విధంగా విద్య బోధన చేయాలని, ప్రతిరోజు విద్యార్థుల హాజరు ఆన్లైన్ ద్వారా చేయాలని, మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్రతిరోజు నాణ్యత పరిశీలించి దానికి సంబంధించిన వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి రమణారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా బోధన చేయాలని మరియు ప్రతి మూడవ శనివారం నాడు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతి గురించి చర్చించాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సూరి, అనురాధ, శ్రీలత మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ హైమద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కిందకు వెళ్లిన ఆర్టీసీ బస్సు: తప్పిన పెను ప్రమాదం

మద్దికుంట నుంచి కామారెడ్డి వెళ్తున్న ఆర్టీసీ బస్సు బుధవారం స్టీరింగ్ రాడు విరగడంతో రామారెడ్డి శివారులో రోడ్డు కిందికి దిగింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి రోడ్డు కిందకు వెళ్లకుండా జాగ్రత్త పడ్డారు. రామారెడ్డి పర్యటన ముగించుకొని కామారెడ్డి వెళ్తున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అక్కడికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును డ్రైవర్ను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని డ్రైవర్ చెప్పారు. ప్రయాణికులను మరో బస్సులో కామారెడ్డి పంపించాలని ఆర్టీసీ డ్రైవర్ రాములు, కండక్టర్లకు సూచించారు.

# పిల్లలమర్రిని పునః ప్రారంభించిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని పర్యాటక కేంద్రంలో గల చారిత్రక పిల్లలమర్రిని బుధవారం పర్యాటక శాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నేటి నుంచి పిల్లలమర్రిని సందర్శించేందుకు అనుమతులు కల్పిస్తామని, పిల్లలందరికీ పూర్వ వైభవం సంపాదించుకునే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. టూరిజం అభివృద్ధికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలో టూరిజం తో పాటు అన్ని రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21: రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల నమోదు పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిఎల్వో లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. ఓటర్ జాబితాలో ప్రముఖులు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మాజీ జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ పేర్లు ఉండే విధంగా చూడవలసిన బాధ్యత రాజకీయ పార్టీల ప్రతినిధులదని చెప్పారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన యువతి, యువకులు ఓటర్ గా నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు చూడాలని కోరారు. యువతి, యువకులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు ఇందిరా ప్రియదర్శిని, అనిల్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, కాసిం, వెంకట్ గౌడ్, మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం లో న్యాయ చైతన్య సదస్సు




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21: పశ్చిమ బెంగాల్ లో జరిగిన సంఘటనని దృష్టి లో ఉంచుకొని పని చేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు ( sexual harrasment in work places ) న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి కామారెడ్డి లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగాజిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి అయిన డా,, సీ హెచ్, వి, ఆర్, ఆర్, వరప్రసాద్ హాజరయినారు . ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి కామారెడ్డి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం రెండు నిమిషా లు మౌనం పాటించి ప్రారంచించారు . ఈ కార్యక్రమ ముఖ్య అతిధి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మెడికల్ స్టాఫ్ , ప్రొఫెస్సొర్స్ స్వాగతం పలికారు. న్యాయ సేవాధికార సంస్థ యొక్క పని తీరు ని వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన ముందుగా రిపోర్ట్ చేయాలనీ కోరారు. పశ్చిమ బెంగాల్ లో జరిగిన సంఘటన లో సుప్రీమ్ కోర్ట్ యస్ యు ఓ వెూటో గా తీస్కొని టాస్క్ ఫోర్స్ కమిటీ ని ఏర్పాటు చేసిందన్నారు. పనిచేసే ప్రదేశాలలో రక్షణ కమిటీ ఏర్పాటు చేయాలనీ ఆసుపత్రి సూపరింటెండెంట్ కి సూచించారు అలంటి కమిటీ లకు చట్ట బద్ధత ఉంటుంది అని అన్నారు. అలాగే వైద్యులు డైయింగ్ డిక్లరేషన్ లో మరియు ఇతర విషయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్త లు , వైద్యులకు వర్తించే చట్టాలను వివరించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు సూపరింటెండెంట్ జిల్లా ఆసుపత్రి కామారెడ్డి రామ్ సింగ్ డిప్యూటీ సూపరింటెండెంట్ జిల్లా ఆసుపత్రి కామారెడ్డి బన్సీలాల్ , ఆర్ యం ఓ యాదగిరి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి మరియు ఆఫీస్ అసిస్టెంట్ సాయి ప్రణీత్, వైద్యులు , నర్స్ లు, మెడికల్ ప్రొఫెసర్స్ ఇతరులు పాల్గొన్నారు

# గంజాయి,మాదకద్రవ్యాలపై కార్మెల్ స్కూల్ అలాగే కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.



తెలంగాణ కెరటం.మందమర్రి టౌన్,ఆగస్టు 21.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి.తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనర్ ఐపీఎస్.ఐజి.ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి.ఐపీఎస్.భాస్కర్,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పర్యవేక్షణలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో యాంటీ నార్కోటిక్ అవేర్నెస్ డే కార్యక్రమం లో భాగంగా మందమర్రి పరిధిలోని కార్మెల్ స్కూల్ అలాగే కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలు మొదలగు విషయాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సిఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి తదితర మాదగద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్,గుట్కా,ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా శ్రద్ధగా చదువుకొని మంచి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా పీల్చిన తమ దృష్టికి తేవాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు.గంజాయి నిర్మూలన – అవగాహన కోసమే విద్యార్థులతో కూడిన ప్రహరి క్లబ్(యంటీ డ్రగ్స్ కమిటీ)పాఠశాల స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులకు గంజాయి మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై సమాజం పై వాటి ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించడం కోసం తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి స్థానిక పోలీస్ అధికారి సభ్యులుగా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 14 విద్య సంస్థలలో ప్రహరీ క్లబ్బులు ఏర్పాటు చేశాము.ప్రహరీ క్లబ్బుల లోని సభ్యులు గంజాయి మాదకద్రవ్యాల వినియోగం వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండి తద్వారా పాఠశాల,కళాశాల లోని మిగతా విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ ప్రహరీ క్లబ్బులో ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై రాజశేఖర్,అదనపు ఎస్ఐ శ్రీనివాస్,పాఠశాల కరస్పాండెంట్ , ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులు జాతీయ స్కాలర్షిప్ కొరకు సకాలంలో దరఖాస్తులు సమర్పించాలిజిల్లా సంక్షేమ అధికారి బావయ్య



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21: ఆగస్టు 31 లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు, అక్టోబర్ 31 లోపు పోస్ట్ మెట్రిక్, టాప్ క్లాస్ స్కాలర్షిప్ దరఖాస్తు సమర్పణకు గడువు,జిల్లాలోని అర్హులైన దివ్యాంగ విద్యార్థులు ఉన్నత విద్య కొరకు జాతీయ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు సకాలంలో సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి బావయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. మహిలలు పిల్లలు వికలాంగుల వయో వృద్దుల సంక్షేమ శాఖ క్రింద దివ్యాంగుల సాధికారత విభాగం ద్వారా జాతీయ స్కాలర్షిప్ పోర్టల్ నందు దివ్యాంగుల ఉన్నత విద్యకు మూడు రకాల స్కాలర్షిప్ లు అందించడం జరుగుతుందని, 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్, ఇంటర్ నుంచి పిజి వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్, గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ లేదా డిప్లమా కోసం టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ అందిస్తామని అన్నారు.కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ , టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ నూతన లేదా రెన్యువల్ దరఖాస్తులు www.scholorships.gov.in లేదా www.depwd.gov.in వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు తమ దరఖాస్తులు సమర్పించేందుకు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ కోసం ఆగస్టు 31 ,2024 వరుకు, పోస్ట్ మెట్రిక్ , టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ కోసం అక్టోబర్ 31 ,2024 వరకు గడువు ఉందని , ఇతర వివరాల కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సమీకృత జిల్లా కలెక్టరేట్ రూమ్ నెంబర్ 31 నందు నేరుగా సంప్రదించాలని ఆయన కోరారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21: కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ చేసే విధానంపై మండల స్థాయి, మునిసిపల్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని చెప్పారు. సర్వే నెంబర్లు, ప్లాట్ దరఖాస్తు సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి, దేవాదాయ భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారులను అనవసరంగా ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడానికి ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్లాట్ల యజమానులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా అది ప్రభుత్వ స్థలము, ప్రైవేటు స్థలమేనా అనేది పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని చెప్పారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం గా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో డిఆర్డిఓ సురేందర్, డిపిఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21: రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు, కాళ్ల నొప్పులు ఉన్నాయని రోగులు తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న ఇన్వార్డ్, ప్రసవ గదులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల సమైక్య మహిళలు కలెక్టర్ కు పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం కలెక్టర్ కు రాఖీ కట్టారు. గ్రామ సమైక్య సంఘ సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వ భవనం ఇవ్వాలని మహిళలు కోరారు. ప్రభుత్వ భవనం గ్రామంలో ఖాళీగా ఉంటే మండల స్థాయి అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ మహిళలకు సూచించారు.

# ఇవాళ జాతీయ వృద్ధుల దినోత్సవం

చెట్టుకు పూసిన పూలు వాడిపోక మానవు. అలాగే, పుట్టిన ప్రతి మనిషిలో వృద్ధాప్యం రాకమానదు. ఇదంతా సృష్టిధర్మంలో భాగం. ప్రతి ఇంట్లోనూ ముసలివాళ్లుండటం సర్వసాధారణం. అన్ని దశల మాదిరిగానే వృద్ధాప్యం వస్తుంది. ఇది అచ్చం పసితనం మాదిరిగానే ఉంటుంది. ఆత్మీయుల కోసం ఎదురు చూస్తుంటారు. మనవలు, మనవరాళ్లతో ఆడుకోవాలని ఉబలాటపడుతుంటారు. ఒకరోజు మనమూ వృద్ధులమవ్వాల్సిందే అన్నది మరిచిపోవద్దని చెప్పడానికే ఏటా ఆగస్టు 21న జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకుంటుంటాం.

# మూసి వంతెనను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండ గే



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి ఆగస్టు :21 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సంఘం భీమలింగం కత్వ బ్రిడ్జ్ వద్ద భారీగా ప్రవహిస్తున్న మూసి నీటిని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాగే పర్యవేక్షించారు బొల్లెపల్లి సంఘం వర్కట్పల్లి గోకారం ఆయా గ్రామ ప్రజలు రాకపోకలకు అంతరాయం కలుగుచున్నది అధిక వర్షాల వలన మూసి పరి వాహక ప్రాంతము అయినందువలన హైదరాబాదులో వర్షాలు ఎక్కువగా పడటం వలన వరద ఉధృతి ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున వరద ఎక్కువ ఉప్పొంగినట్లయితే భారీకేటింగ్స్ పెట్టేసి రాకపోకలు బంద్ చేయవలసినదిగా ఆదేశించినారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు ఎవరు కూడా చేపలు పట్టడానికి వెళ్లకుండా చూసుకోవలసిందిగా అధికారులను ఆదేశించినారు.

## బుగ్గారం మాజీ సర్పంచ్ ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్



తెలంగాణ కెరటం 21ఆగష్టు దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ సుద్దాల శరత్ చెందర్ జగిత్యాల ప్రయివేట్ హాస్పిటల్లో శాస్త్ర చికిత్స చేసుకున్న విషయం తెలుసు కున్న బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పరామర్శించి కుటుంబం ఆర్థిక పరిస్థితి చూసి వారికీ 5000? రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమం లో సుబాష్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, మాజీ ఉప సర్పంచ్ నగునూరి రామకృష్ణ, మాజీ కో అప్షన్ సభ్యులు రహమాన్,తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ వాగు వద్ద కల్వర్టు నిర్మాణం పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21: బుధవారం రామారెడ్డి గ్రామ శివారులోని గంగమ్మ వాగు వద్ద కల్వర్టు పనులను కలెక్టర్ పరిశీలించారు. కల్వర్టు నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈఈ రవి శంకర్, డిఈ జలిగామ శ్రీనివాస్, ఏఈ రవితేజను ఆదేశించారు.కేజీబీవీ వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. రామారెడ్డి లోని కస్తూరిబా పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతిగృహం విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు.కేజీబీవీలో చేపట్టిన మరమత్తు పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంటగది, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశీలించారు. వసతి గృహం మైదానంలో పిచ్చి మొక్కలు ఉండడంతో వాటిని తక్షణమే తొలగించాలని అధికారులకు సూచించారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. గత ఏడేళ్లుగా పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధిస్తున్నారని మండల విద్యాధికారి యోసేప్ , వసతి గృహం ప్రత్యేక అధికారిని వనిత తెలిపారు. విద్యార్థినిలను భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగాలు సాధిస్తారని కలెక్టర్ అడిగారు. ఇంజనీర్లు, కలెక్టర్, ఎస్పీ, ఆర్మీ, ఉపాధ్యాయుడు, కానిస్టేబుల్ వంటి ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఉన్నామని విద్యార్థినిలు చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్థీను లను గుర్తించి ప్రత్యేక బోధన చేపట్టాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ పిడి రామన్ రావు,ఎంపీడీవో తిరుపతిరెడ్డి, తాసిల్దార్ సువర్ణ, ఏపీవో ధర్మారెడ్డి, కార్యదర్శులు క్రాంతి, సత్యవతి పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో ఉన్న బ్లూ కోర్ట్స్ సిబ్బందికి నూతన టాబ్స్

**– పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి ప్రజల ధనమాన ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి డయల్ 100 రాగానే ఎలాంటి అలసత్వం వహించకుండా వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రోజు ఎన్ని బ్లూ కోర్ట్స్ , పెట్రో కార్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూ కోర్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని, ప్రజల ధన మాన ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలని సూచించారు. డయల్ 100 కాల్ ద్వారా ప్రజలు పోలీస్ స్టేషన్కు రాకుండా వారు ఉన్న ప్రదేశానికి పోలీసులు సేవలందించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసుల సేవలు తప్పనిసరిగా అవసరం అనుకున్నప్పుడు మాత్రమే ఆపద సమయాలలో డయల్ 100 కు కాల్ చేసి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, మరియు బ్లూ కోర్ట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసన్నపల్లి, రామారెడ్డి లోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21: ఆలయ ఉద్యోగులు పూర్ణకుంభంతో కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాముఖ్యతను వేద పండితులు వివరించారు. ఆలయ ఉద్యోగులు కలెక్టర్ కు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ప్రభు, ఉద్యోగులు శ్రీనివాస శర్మ, రాములు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు కి తప్పిన ప్రమాదం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21: మద్దికుంట నుంచి కామారెడ్డి వెళ్తున్న ఆర్టీసీ బస్సు బుధవారం స్టీరింగ్ రాడు విరగడంతో రామారెడ్డి శివారులో రోడ్డు కిందికి దిగింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి రోడ్డు కిందకు వెళ్లకుండా జాగ్రత్త పడ్డారు. రామారెడ్డి పర్యటన ముగించుకొని కామారెడ్డి వెళ్తున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అక్కడికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును డ్రైవర్ను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని డ్రైవర్ చెప్పారు. ప్రయాణికులను మరో బస్సులో కామారెడ్డి పంపించాలని ఆర్టీసీ డ్రైవర్ రాములు కండక్టర్లకు సూచించారు.

## ధ్యాన మండప నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, ఆగస్ట 21 (తెలంగాణ కెరటం ప్రతినిధి) హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరంద్రస్వామి ఆలయంలో ధ్యాన మండపాన్ని నిర్మిస్తున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం దేవాలయ ఆవరణలో మంత్రి తన తండ్రి పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థం ధ్యాన మండప నిర్మాణానికి భూమిపూజ చేశారు.

## నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రో.కోదండరాంని మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి ,శివ రాథోడ్,నవీన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ లు వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రో.కోదండరాంకి అభినందనలు తెలిపి,గౌతమ బుద్ధుడి ప్రతిమను బహుకరించారు.మెదక్ ప్రాంతానికి ఎల్లవేళలా మీ సహకారం ఉండాలని కోరారు.దానికి కోదండరాం స్పందిస్తూ, ప్రభుత్వంతో పని చేసుకొని ప్రాంతం అభివృద్ధి చేసుకోవాలని, దానికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.



# మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

**– మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకోని మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి యువత భవిష్యత్తులో అభ్యున్నతి సాధించాలంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలి. డ్రగ్స్ ఫ్రీ మెదక్ జిల్లా మనందరి లక్ష్యం డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిదిలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలను నిరహహించడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా,మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు.మాదక ద్రవ్యాల మహమ్మారని అరికట్టడానికి పోలీసులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దీనివల్ల సత్ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మాదక ద్రవ్యాల సరఫరా,వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే యువత రాబోవు రోజుల్లో మరింత అభ్యున్నతి సాధించాలనుకుంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు పదార్థాల నిర్మూలణ కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మెదక్ జిల్లా పోలీసుల అధ్వర్యంలో డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు దూరంగా వుండాలని,మత్తు పదార్థాలు వినియోగించిన,విక్రయించిన నేరమవుతుందని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై వుందని,డ్రగ్స్ ఫ్రీ మెదక్ జిల్లా మనందరి లక్ష్యమని అన్నారు.మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకోని మత్తుకు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు,మత్తు పదార్థాలను సేవించే వారిని తక్కువ చేసి చూడకుండా వారిని చేరదీసి మత్తు పదార్థాల నుండి దూరం చేసేందుకు మనమందరం ప్రయత్నించాలని తెలిపారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి మహిళా సాధికారత సాధించాలి.

**– గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత అధికార యంత్రాంగానిదే.**


**– నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): పొదుపు సంఘాల ద్వారా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే చేయూతను సద్వినియోగం చేసుకొని, మహిళలు స్వశక్తితో ఎదగాలని తద్వారామహిళా సాధికారత సాధించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకం ద్వారా పాడి గేదెలు పెరిటి కోళ్ల పెంపకంపై మండల స్థాయి సెర్ప్, మెట్మా అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాలో పాడి పశువుల పెంపకం పెరటికోళ్ల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలని, గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే పనులను స్పీడప్ చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరై మాట్లాడుతూ మహిళల కోసం బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ద్వారా కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు తమ కుటుంబాల కోసం వారి జీవనోపాధికి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడతారని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 13,086 స్వయం సహాయక పొదుపు సంఘాలు, గ్రామ సహాయక సంఘాలు 617 ఉండగా 1,46,446, మంది సభ్యులు మహిళా సంఘాలలోకొనసాగుతున్నారని తెలిపారు. చురుకైన మహిళలను గుర్తించి వారికి బ్యాంకు లింకేజీ ద్వారా పెరటి కోళ్ల పెంపకం, గేదెలు, పౌల్ట్రీ, చిన్న పరిశ్రమలు, ఎంటర్ప్రైజెస్, ఈ సేవ, నాటు కోళ్ల పెంపకం, వ్యవసాయ యంత్రాల పరికరాల అద్దె నిర్వహణ లాంటి స్వయం ఉపాధి పనులను కల్పించడం ద్వారా మహిళలు ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణలో మహిళా సంఘం అధ్యక్షురాళ్ళను భాగస్వామ్యం చేశామని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే దుస్తులను మహిళా సంఘాల ద్వారా టైలరింగ్ చేయించి పాఠశాలలు ప్రారంభం కాకముందే విద్యార్థులకు ఒక జత అందించామన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రతి పనిలో మహిళా సంఘాలు భాగస్వాములు కావాలన్నారు. కలెక్టరేట్లో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, నేడు నిర్వహించిన సమావేశాలలో క్యాంటీన్ నుంచి దాదాపుగా 15,వేల రూపాయల వరకు వాటర్ బాటిళ్లు, టీ బిస్కెట్లను తీసుకురావడంతో మహిళలకు చేయూతనందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మహిళ శక్తి పథకం ద్వారా మహిళలను పారిశ్రామిక రంగంలో రాణించేలా 14, రంగాలలో 3,897.50 లక్షల రూపాయలతో రుణాలను అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాలు వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు.పాడి గేదెల పెంపకం, పెరటికోళ్ల పెంపకం పై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గేదె జాతుల రకాలు , పాల ఉత్పత్తులపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి చిన్న ఓబులేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి, ధనరాజ్, అధికారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రౌండ్ బెస్ట్ లర్నింగ్ కార్యక్రమంను విజయవంతం చేయాలి.

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: బుధవారం మెదక్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని ఎంపిక చేయబడిన 20 మంది విషయ నిపుణులకు గణితం ,భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, మరియు జీవశాస్త్రం లపై జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాధికారితో కలిసి గ్రౌండ్ బేస్డ్ లర్నింగ్ కార్యక్రమం పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను అర్థవంతంగా నిజజీవితంలో ఉపయోగించుకునే విధంగా తయారు చేయాలని ఆ దిశగా కంటెంట్ రూపొందించాలని వివిధ పాఠశాలల నుండి ఎంపిక చేసిన విషయ నిపుణులకు సలహాలు సూచనలు ఇచ్చారు.ఆరు నుండి పదవ తరగతి వరకు తరగతిల వారీగా పైన తెలిపిన సబ్జెక్టుల వారిగా తయారు చేయాలని తదుపరి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో అమలు చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శన మూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, వివిధ పాఠశాల నుండి వచ్చిన విషయ నిపుణులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలి.

**– స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పోటీ చేయాలి.**

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ .**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాన్ వెస్లీ మాట్లాడుతూ. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం షరతులు విధించడం సరైనది కాదని 30 ఒక్క వేల కోట్లు రుణమాఫీకి అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది కానీ కేవలం 17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసిందని అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులు పోటీలో ఉండి ప్రజల మద్దతు కోరాలని పిలుపునిచ్చారు. గత నెల రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల సమస్యల కోసం సర్వే నిర్వహించడం జరిగిందని.ప్రతి గ్రామంలో సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు వచ్చారని అనేక సమస్యలు పార్టీ దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేశామని గుర్తు చేశారు. ఆయా ప్రభుత్వ శాఖల పరిధిలోని ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత కార్యాలయం ముందు నిరసనలు అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రాల్లో మండల కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు పోరాటాలు చేయాలని సూచించారు.మహాలక్ష్మి పథకం ప్రజలు అధిక సంఖ్యలో వినియోగించుకుంటున్నారని, పెరిగిన జనాభాకు అనుకూలంగా ఆయా డిపోలలో బస్సుల సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. అతివృష్టి కారణంగా కేరళ రాష్ట్రంలోని వరద బాధితులకు రాష్ట్ర కమిటీ విరాళాలు సేకరించి ఆర్థిక సహాయం అందజేశామన్నారు. బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, జిల్లా కార్య వర్గ సభ్యులు దేశనాయక్, ఆర్ శీను, కందికొండ గీత, ఆంజనేయులు, వివిధ మండలాల నాయకులు ఉన్నారు.

# రైతు ధర్నాను విజయవంతం చేద్దాం.

**– అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా గువ్వల బాలరాజు.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు21): తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నేడు గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే రైతు ధర్నాను నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రాలలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రైతు ధర్నాను విజయవంతం చేసి రైతులకు అండగా మనమందరం నిలబడదామని పేర్కొన్నారు.అదే విధంగా వంగూర్ మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా గువ్వల బాలరాజు పాల్గొననున్నారు.

## రేపటి నుంచి మాజీమంత్రి హరీష్ రావు ఆలయాల యాత్ర..!



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: రుణమాఫీ పై రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టేసి రైతులను దగా చేశారని ఆలయాలకు వెళ్లి ముఖ్యమంత్రి చేసిన పాపానికి తెలంగాణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసేలా దేవుళ్లకు పూజలు చేస్తానని ఇటీవలే ప్రకటించిన హరీష్ రావు. రేపు యాదగిరిగుట్ట నర్సింహస్వామిని దర్శించుకుని యాత్ర మొదలు పెట్టనున్న హరీష్ రావు.

# కేజీబీవీ లో పనిచేస్తున్న సిబ్బందికి షిఫ్టింగ్ కు దరఖాస్తుల ఆహ్వానం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): జిల్లాలోని 20 కస్తుర్బాగాంధీ విద్యాలయాల్లో (కేజీబీవీ) కాంట్రాక్టు ప్రతిపాదికన విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారులు, సిఆర్టి లు, పీజీసీఆర్టీలు, పిఈటిలు, అకౌంటెంట్లు, ఏఎన్ఎంలు ప్రస్తుతం పని చేస్తున్న కేజీబీవీలో రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని, జిల్లాలోని ఇతర కేజీబీవీలకు షిఫ్టింగ్ కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులనుఆహ్వానిస్తున్నట్టు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ యం గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర సమగ్ర శిక్షా అభియాన్ డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం నాగర్ కర్నూలు జిల్లాలోని కేజీబీవీల్లో (1.8.2024) ఆగస్టు 1వ తేదీ నాటికి రెండు సంవత్సరాల సర్వీస్ కాల పరిమితి పూర్తి చేసుకున్న జిల్లాలోని ఇతర కేజీబీవీలో విధులు నిర్వహించేందుకు షిఫ్టింగ్ కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఈనెల 22 తేదీ నుండి ఈనెల 23వ తేదీ వరకు వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని డిఇఓ తెలిపారు.

## దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్లు



దుబ్బాక:ఆగస్టు21,(తెలంగాణ కెరటం) దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్లు చేసేందుకు దుబ్బాక ఆసుపత్రి వైద్య సిబ్బంది ముందు ఉంటామని డాక్టర్"హేమరాజ్ సింగ్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన మహిళకు అరుదైన ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్ ద్వారా ఒక కేజీ గాల్బ్లాడర్ తో పాటు మల్టిపుల్ స్టోన్స్ తొలగించడం జరిగిందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకొని విధంగా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరుదైన ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్" హేమారాజ్ సింగ్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల్లోకి వెళ్లి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. గతంలో ఇలాంటి అరుదైన ఆపరేషన్లు ఎన్నో చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు దుబ్బాక ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్"హేమరాజ్ సింగ్ సూచించారు.

# పెండింగ్ కేసులపై, ఫంక్షనల్ వర్టికల్ పై సమీక్ష సమావేశం నిర్వహించిన డీఎస్పీ ఎన్ లింగయ్య



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డీఎస్పీ యన్ లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై నారాయణపేట సర్కిల్, కోస్గి సర్కిల్ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకొని, ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసుల చేదన గురించి అన్ని కోణాల్లో సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి తరచుగా శిక్షణ తరగతులు నిర్వహించి వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. దొంగతనాల నిర్మూలన కొరకు రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. రాబోయే పండగలను దృష్టిలో ఉంచుకునీ గ్రామాల విపిఓలు పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకం అవుతూ సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ లు శివశంకర్, దస్రు నాయక్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, బాల వెంకటరమణ, ఏ ఎస్ ఐలు స్టేషన్ రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఆరోగ్య మిత్రులు.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 21): నాగర్ కర్నూల్ జిల్లాలోని ఆరోగ్య శ్రీ పథకం కింద పనిచేస్తున్న ఆరోగ్య మిత్రులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా అతి తక్కువ జీతాలతో తాము పని చేస్తున్నామని ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆరోగ్య మిత్రులు సమ్మె బాట పట్టాల్సి వస్తుందన్నారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్టు ద్వారా తమకు జీతాలు చెల్లించాలని తదితర డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని పేర్కొన్నారు.

## మెట్ పల్లి మాల సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతం.......

తెలంగాణా కెరటం :మెట్ పల్లి ప్రతినిధి, ఆగస్ట్ 21 ఎస్, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్ట్ ద్వారా వచ్చిన తీర్పు రాజ్యాంగా మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని, మాల మరియు మాల ఉపాకులాలు, మేధావి వర్గాలు,ప్రజాసంఘాలు,వివిధ దళిత సంఘాలు సుప్రీం కోర్ట్ తీర్పును వ్యతిరేకిస్తూ ఈ దేశ వ్యాప్తంగా ఈరోజు భారత్ బంద్ మరియు నిరసన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం జరిగింది అందులో భాగంగా..మెట్ పల్లి లో ఈ రోజు ప్రజా సంఘాలు మరియు మాల కుల సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ని విజయవంతం చేశారు.అందుకు వివిధ వార్తకావ్యాపార సంఘాలు, దుకాణదారులు, వ్యాపారస్థులు స్వచ్ఛందంగా భారత్ బంద్ కు సహకరించారు.....మరియు నిరసన కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మాల కుల సంఘాల ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కి మెమోరండం ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మాల కుల సంఘం అధ్యక్షులు దయ్య నందయ్య, పొట్ట రాజేశ్వర్,సోమిడి రాజయ్య, మరియు సోమిడి రఘు, భూరం నరేష్, దయ్య రఘువీర్, సోమిడి శ్యామ్ కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు..




## ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ ధర్మాసనం పునసమీక్షించాలి



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 21 ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు, గాగిరెడ్డిపల్లి గ్రామంలో మాల, మాల ఉపకులాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు రాకం కరుణాకర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ఎస్సీలకు కల్పించిన హక్కులను కాలరాయడానికి కొంతమంది వ్యక్తులు తమ రాజకీయ స్వార్థం కోసం ఎస్సీ వర్గీకరణ పేరుతో కోర్టులో కేసులు వేసి, వర్గీకరణకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ ధర్మాసనానికి తప్పుడు నివేదికలు ఇచ్చిందని ఆయన ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ పైన ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పున సమీక్షించాలని ఆయన కోరారు. మోసపూరిత కుట్రతో న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించి పార్లమెంటులో చర్చ జరగకుండా తీర్మానం చేయడం సరైంది కాదన్నారు. దళితులను రాజ్యాధికారం నుండి దూరం చేయాలనే కుట్రలను తిప్పి కొట్టాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ వల్ల దళిత సామాజిక వర్గం విచ్ఛిన్నం అవుతుందని దీనిని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా చట్టం తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి దోనుగు సతీష్,గాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జెల్ల ప్రతాప్, నాయకులు జెల్ల చంద్రయ్య, మహేందర్,శ్రీనివాస్, శంకర్, దేవయ్య,కిషన్,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని మంత్రికి విన్నపం.




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 21 చిగురుమామిడి మండలములో అధిక విద్యుత్ లోడు వల్ల విద్యుత్ వినియోగ దారులు, వ్యవసాయ రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ను స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ కలిసి సమస్యను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు మంత్రికి వినతి పత్రం సమర్పిస్తూ, మంత్రి గారితో మాట్లాడుతూ చిగురుమామిడి మండలములో మండల కేంద్రం, బొమ్మనపెల్లి, సుందరగిరి, ఉల్లంపెల్లి గ్రామాలకు అధిక లోడుతో ట్రాన్స్ఫర్మార్లు కాలిపోవడం, వర్షాకాలములో బ్రేక్ డౌన్ కావడముతో వినియోగ దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక చిగురుమామిడి మండల కేంద్రం నాలుగు ఫీడర్లతో సంబంధం ఉండి చిన్న చిన్న చిరు జల్లులకే కరెంట్ అంతరాయం కలుగుతుంది. ఇట్టి సమస్యను గత 3,4 సంవత్సరాల క్రితమే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇలాంటి పలు సమస్యల నివారణకు సుందరగిరి గ్రామములో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ 33/11 మంజూరు చేయాలని కోరారు. సబ్ స్టేషన్ కు కావాల్సిన అనుకూలమైన స్థల సేకరణ కూడా జరిగిందని ఆయన అన్నారు. మంత్రి గారు సానుకూలంగా స్పందిస్తూ విద్యుత్ అధికారులతో ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్కతో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## నరసింహ గౌడ్ ను పరామర్శించిన రాష్ట్ర మాజీ స్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్.

తెలంగాణ కెరటం మక్తల్ ప్రతినిధి మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నర్సింహ గౌడ్ కుమారుడు అమృత్ గౌడ్ (24)తమిళనాడులో జరిగినరోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని, నర్సింహ గౌడ్ ని ,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ పరామర్శించారు.మనోధైర్యం కోల్పోవద్దని, అందరం తోడుగా ఉంటామని వోదార్చారులి

## జిఎం.చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేత.

తెలంగాణ కెరటం.మందమర్రి టౌన్,ఆగస్టు 21. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ డిపెండెంట్లు 14 మందికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతు మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వార 1878 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రాజేశ్వర్ రెడ్డి,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సి.ఎం.ఓ.ఏ.ఐ నాయకులు పైడిశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్,డివైపిఎం.సత్య బోస్,రాజ లింగు ఒ.ఎస్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## మైనంపల్లికి హరీష్ రావును విమర్శించే హక్కు లేదు



దుబ్బాక:ఆగస్టు21,(తెలంగాణ కెరటం) మాజీ మంత్రి హరీష్ రావు అధికారంలో ఉన్నప్పుడు సిద్దిపేట జిల్లాకు మంజూరు చేసిన వెటర్నరీ కాలేజీని సీఎం రేవంత్ రెడ్డి వేరే జిల్లాకు తీసుకువెళ్తే ప్రశ్నించలేని మైనంపల్లికి హరీష్ రావును విమర్శించే హక్కు లేదని కౌన్సిలర్ ప్రవీణ్ అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కౌన్సిలర్లు నాగరాజు, మల్లికార్జున్ తో కలిసి ఆయన మాట్లాడారు.హరీష్ రావు లాంటి పెద్ద నాయకుడిని విమర్శించి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ల దృష్టిలో పడేందుకే మైనంపల్లి చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు..సిద్దిపేటకు మైనంపల్లి హనుమంతరావు రావాలనుకుంటే అభివృద్ధి కోసం నిధులు తీసుకుని రావాలని.., ప్రశాంతంగా ఉన్న సిద్దిపేటలో చిచ్చు పెట్టడానికి రావద్దని చెప్పారు. మల్కాజిగిరిలో చల్లని రూపాయి కిరాయి మనుషులతో సిద్దిపేటకు వస్తే ఇక్కడ చెల్లుతుందా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తి అయిన క్యాంప్ ఆఫీసును ప్రభుత్వంలో ఉన్న వారే ధ్వంసం చేయడం. వారికి మైనంపల్లి వత్తాసు పలకడం సరికాదన్నారు..ఇకనైనా మైనంపల్లి చిల్లర పనులు చిలిపి చేష్టలు మానుకోవాలని లేకపోతే బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో 26వ వార్డ్ మహిళ నాయకురాలు శోభ, అనూష, విజయ తదితరులు పాల్గొన్నారు.

# శవానికి కుల బహిష్కరణ







దుబ్బాక:ఆగస్టు21,(తెలంగాణ కెరటం) అంత్యక్రియలకు రాణి కులస్తులు ,కులం పేరుతో మానవత్వం మంట కలిసే.,పలుమార్లు పోలీసులకు పోలీసు ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన ఉపయోగం లేని సమస్య.,తన కుటుంబ సభ్యుడు చనిపోయిన బాధలో కుటుంబ సభ్యులు ఉంటే.కనీసం ఏమైంది అనే పలకరింపుకు దూరమైన కుటుంబం,రోదిస్తున్న ఆత్మీయ బంధువులు.,బండమీది సాయిలు(71) సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామం భూ తగాదా అనే కారణంతో కుల భహిష్కరణ.భహిష్కరణ అయినా ఇంటి దగ్గరకి వెళ్ళకూడదు.వెళ్లిన వారితో మాట్లాడిన 5000 జరిమాన.వీది కుక్క చనిపోయిన మానవత్వం తో దానిని బయటకు పారేస్తాంము.మానవత్వం లేని సమాజం లో ఇంకా బ్రతుకుతున్నామా.అని అన్నారు. మాకు జరిగిన సంఘటన మరెవరికి జరగకూడదు అన్నారు.కులం భహిష్కరణ పేరుతో మమ్ములను వేదిస్తున్నారన్నారు.కుటుంబ సభ్యుల ఆవేదన.చనిపోయిన వ్యక్తి బొప్పపూర్ తాజా మాజీ సర్పంచ్ మరిది అవడానికి గమనార్హం.



# పల్లె దవాఖానను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది



హుస్నాబాద్, ఆగస్టు 21 (తెలంగాణ కెరటం ప్రతినిధి) బస్వాపూర్ గ్రామంలో పల్లె దవాఖానను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. బుధవారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరితో కలిసి పల్లె దవాఖానను ప్రారంభించారు .అనంతరం మంత్రి మాట్లాడుతూ, బస్వాపూర్ లో పల్లె దవాఖానా ప్రారంభించుకున్న సందర్భంగా గ్రామ ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వైద్యో నారాయణ హరి అంటూ డాక్టర్లు దేవుడితో సమానమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని అందరూ, ఆరోగ్యంగా ఉండాలంటే డాక్టర్ల సలహాల తోపాటు, సామాజిక బాధ్యతగా పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. స్వచ్ఛ ధనం–పచ్చదనం లాంటి కార్యక్రమాలు ఎన్ని చేపట్టినప్పటికీ, సంవత్సరం పొడవునా శుభ్రంగా ఉంచుకునేది మీరేనన్నారు. గ్రామంలో జ్వరం కేసులు అధికంగా ఉన్నందున అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడి అన్నం తినాలని హెల్తీ ఫుడ్ తీసుకోవాలని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ఎక్కువగా బీపీ కేసులు నమోదు అవుతున్నందున ఉప్పు వాడకాన్ని తగ్గించాలని, వంట వండేటప్పుడు, పెరుగు తినేటప్పుడు వాటిలో ఉప్పు వేసుకోవద్దని ఉప్పు శరీరానికి నష్టం చేకూరుస్తుందని, ఆయిల్ కూడా తక్కువగా వాడాలన్నారు. బీపీ వలన షుగర్ , కిడ్నీలు ఫెయిల్ అయి డయాలసిస్ కి దారి తీస్తుందని హెచ్చరించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్లు, ఓపెన్ జిమ్ లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం. నియోజకవర్గంలోని వంద శాతం గ్రామాల్లో 500 మంది ఒకేసారి భోజనం చేసేందుకు వీలుగా స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నిమ్రా, బస్వాపూర్ ఉప కేంద్రం వైద్యాధికారిణి సాత్విక తోపాటు పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 22వ తేదీన ఉదయం 9 గంటల నుంచి హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 21: ముందుగా అసెంబ్లీ వద్ద ఉన్న గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నుంచి ఈ.డి కార్యాలయం వరకు భారీ ప్రదర్శన ఉంటుంది. 2024 ఆగస్టు 13న ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మరియు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అధ్యక్షతన ఒక కీలకమైన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జులు హాజరయ్యారు. అదానీ కుంభకోణంపై దర్యాప్తు చేయడానికి జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)ని భారత జాతీయ కాంగ్రెస్ పదే పదే కోరింది, ఇది మొదట హిండెన్‌బర్గ్ నివేదిక ద్వారా బహిర్గతమైంది. ఆర్థిక మార్కెట్ నియంత్రణ సంస్థ అయిన ఎస్ ఈ బి ఐ యొక్క తీవ్రమైన రాజీకి తక్షణ చర్య అవసరమని హైలైట్ చేశాయి. రోజురోజుకు, ఈ కీలకమైన సమస్యపై మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి,ఇది పరిస్థితి యొక్క తీవ్రతను నొక్కి చెబుతుంది.ఈ పరిణామాల దృష్ట్యా, 2024 ఆగస్టు 22వ తేదీ గురువారం దేశ వ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) కార్యాలయాల ముందు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు భారీ నిరసనలు మరియు ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ స్కామ్‌ను ప్రభుత్వం కప్పిపుచ్చడానికి చేస్తున్న ప్రయత్నం తీరును నిరసిస్తూ మరియు ప్రభుత్వం యొక్క అత్యున్నత స్థాయిలలో జవాబు దారీతనం కోసం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఈ నిరసనల కార్యక్రమంలో గౌరవనీయులు సీఎం,డిప్యూటీ సీఎం, ఏఐసీసీ ఇంచార్జ్, మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,డీసీసీ అధ్యక్షులు, చైర్మన్లు,పార్టీ ప్రతినిధులు,పోటీ చేసిన అభ్యర్థులు పాల్గొంటారు. సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు,నిబద్ధత కలిగిన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే మల్కాజిగిరి కోరారు.

# ఘనంగా 'సివిఆర్' జయంతి వేడుకలు.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,స్వర్గీయ చిట్టెం.వెంకటేశ్వర్ రెడ్డి 58వ జయంతి వేడుకలను బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్త గంజ్ దగ్గర ఉన్న చిట్టెం.వెంకటేశ్వర్ రెడ్డి విగ్రహానికి మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి మరియు వారి తనయులు నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి,టిపిసీసీ సభ్యులు చిట్టెం.అభిజయ్ రెడ్డి లతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం సివిఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే హొదాలో తన తండ్రి పుట్టినరోజు వేడుకలు జరపడం ప్రజలు తనకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వెనుకబడిన ఈ ప్రాంత అభివృద్ధి,పేదలకు విద్య,వైద్యం అందించాలనే తన తండ్రి ఆశయనికి అనుగుణంగా పనిచేస్తానన్నారు.ప్రజలు తనకు అండగా నిలవాలని కోరారు. మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం జరుగురుందని తెలిపారు.ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికైనా కృష్ణ–వికారాబాద్ రైల్వే లైన్ కోసం ముఖ్యమంత్రి ద్వారా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ప్రతిపాదనలు తీసుకెళ్లారని వాటి మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేయాలని సూచించారు.టిపిసిసి సభ్యులు చిట్టెం. అభిజయ్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి,తాత ల ఆశయం కోసం మీ అందరి సహకారంతో 20 ఏళ్లుగా పోరాటం చేసి సాధించడం జరిగిందన్నారు. తన తండ్రి ఆశయనికి అనుగుణంగా ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

# “”ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 21: జామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సి,ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఎస్సి వర్గీకరణక వ్యతిరేక పోరాట సమితి,బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను మరియు శాంతి ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్రకో–కన్వీనర్ అంగరి ప్రదీప్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు రాజ్యాంగ వ్యతిరేక, మనువాదా మోదీ ప్రభుత్వ తీర్పుఅని మండిపడ్డారు ఎస్సీ ఎస్టీలపై తీర్పులో పేర్కొన్న క్రిమిలేయర్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని సుప్రీంకోర్టు తీర్పును పునః పరిశీలించాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టుతీర్పు ముమ్మాటికీ బీజేపీ కుటిల రాజకీయాలకు నిదర్శనం అని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మనువాదా బీజేపీ ప్రభుత్వానికి మాలల సత్తాను చూపుతామన్నారు అనంతరంఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముగా ప్రభాకర్,కౌన్సిలర్ కొంతం మురళీధర్ లు మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణ క్రిమిలేయర్ అంటూ రిజర్వేషన్లు ఎత్తేసే కుట్రకు బీజేపీ తెర లేపుతుందని బిజెపి ప్రభుత్వం దళితుల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలన్నారు,బీఎస్పీ నాయకులు మార్ల ప్రభాకర్,నాగ్ సేన్ మాల,కొమిరె సుధాకర్ లు మాట్లాడుతూ దళిత వ్యతిరేక చర్యలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడడం శోచనీయమన్నారు, రాబోయే రోజుల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రంగా దళితులను ఏకతాటిపైకి తీసుకొచ్చి మనువాద ప్రభుత్వాల మెడలు వంచుతామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోమన్ పల్లి రాజన్న, సీనియర్ అంబేద్కర్ వాదులు శేట్పల్లి నారాయణ, టీచర్ పెద్ద భోజన్న టీచర్ కోటేశ్వరరావు మునారాబాద్ గంగాధర్ బత్తుల లింగం మాజీ సర్పంచులు మిర్తాపల్లి మధువర్మ గగ్గుపల్లి ప్రదీప్ రాంపూర్ దయానంద్ వివిధ గ్రామాల మాల యువజన సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మారకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి . బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 28 గంజాయి కేసులను నమోదు చేయడం జరిగిందని సిద్దిపేట వన్ టౌన్, గజ్వేల్, ములుగు మరియు గౌరారం పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసులు నమోదు అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి వచ్చే కూలీల ద్వారా రెండు, మూడు కిలోల స్థాయిలలో గంజాయిని తీసుకువచ్చి ఇక్కడి లేబర్లకు ఇస్తున్నారని అన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో గంజాయి, మత్తు పదార్థాలు కలిపిన బిస్కెట్లు, నల్లబెల్లం అక్కడక్కడ కనిపిస్తున్నాయని అన్నారు. సిద్దిపేట పట్టణంలో ఒక ఆర్ఎంపీ డాక్టర్ పెయిన్ కిల్లర్ లో మాదకద్రవ్యాలను మిక్స్ చేసి పేషెంట్లను మారక ద్రవ్యాలకు బానిసలను చేస్తున్నట్టు అనుమానంగా ఉందని డ్రగ్స్ నిర్మూలనలో సంబంధిత శాఖల సపోర్ట్ అవసరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రభావానికి జిల్లా ప్రజలు దూరంగా ఉండేలా పోలీస్, విద్యా, వైద్య ఆరోగ్య, ఎక్సైజ్, వ్యవసాయ, డాగ్స్ నియంత్రణ మరియు అటవీశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల్లో వెంటనే యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించాలని అలాగే మాదకద్రవ్యాలు సరఫరా కాకుండా నిఘాపెట్టాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను వేయడం జరిగిందని ప్రైవేట్ పాఠశాలలు మరియు ప్రైవేట్ కళాశాలలలో కూడా వెంటనే యాంటీ డ్రగ్ కమిటీలను చేయాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై చిన్నారులకు క్విజ్, ఉపన్యాసం, వ్యాస రచన పోటీలను నిర్వహించాలని అన్నారు. చిన్నారులు తినే చాకోలెట్లలో కూడా డ్రగ్స్ కలిపి పిల్లలు వాటినే తినేలా చేస్తున్నారని, పాఠశాలలకు వంద మీటర్ల దూరంలోపు చాక్లెట్లు అమ్మ షాపులను తొలిగించాలని అన్నారు బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తర భారతదేశం నుండి వచ్చిన కూలీలపై ప్రత్యేక నిగా ఉంచాలని, మెడికల్ షాప్ లో నిషేధిత డ్రగ్స్ అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, పెయిన్ కిల్లర్స్ లలో నిషేధిత డ్రగ్స్ కల్పిఇచ్చే ఆర్ఎంపీలపై నిగా పెట్టాలని అన్నారు. మాదకద్రవ్యాల ప్రలోభాలకు గురైన వారికి కౌన్సిలింగ్ మరియు ట్రీట్మెంట్ ఇచ్చేందుకు సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రత్యేక సదుపాయం ఉందని దానిని ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. అదేవిదంగా వైద్య ఆరోగ్య శాఖ వారు ఫీవర్ సర్వే చేసినప్పుడు ఎవరైనా దగ్గు బానిసలు కనబడితే ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని డ్రగ్స్ అడిక్షన్ సెంటర్లో చేర్పించాలని అన్నారు వ్యవసాయ అధికారులు, అటవీశాఖ అధికారులు గంజాయి సాగు జరగకుండా చూడాలని అన్నారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదుల నైనా, సమాచారం నైనా 1908 కు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, బన్సీలాల్, సిద్దిపేట ఏసీపీ మధు, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి మహేష్, డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ సుష్మి, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సూపరిండెంట్ విజిత, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు సానిటరీ పాడ్స్ పంపిణీ చేసిన మోర్తాడ్ లయన్ క్లబ్ సభ్యులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రజలు ఆగస్టు 21 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని పల్లె దావఖానా వద్ద మోర్తాడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు సానిటరీ పాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోర్తాడ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ, కార్యదర్శి పబ్బ సంజీవ్, కోశాధికారి సామ శ్రీనివాస్, ప్రోగ్రాం చైర్మన్ చొక్కాయి గంగారెడ్డి, సభ్యులు భోగ ఆనంద్, ఏలాల భూమారెడ్డి, మామిడాల మనోహర్ మాట్లాడుతూ, నిరుపేద మహిళలకు సానిటరీ పాడ్స్ పై అవగాహన లేకపోవడం వల్ల ఆరోగ్యపరంగా నానా ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. ప్రతి కుటుంబంలో మహిళలు సానిటరీ పాడ్స్ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, దీంతో ఆరోగ్యపరంగా ఎంతో మంచిదని వారన్నారు. ప్రతి కుటుంబంలో ఇకనైనా ప్రతి మహిళ సానిటరీ పాడ్స్ వాడాలని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 21 ) సంగారెడ్డి జిల్లా రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ మరియు నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లొల్ల.సంజీవ రెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ పాల్గొన్నారు అనంతరం మంత్రులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులు వెంటనే స్పందించాలని మంత్రి అన్నారు మరియు తెలంగాణ ప్రభుత్వ%శీ% చేపట్టిన రైతు రుణమాఫీ విషయం లో అర్హులైన రైతులకు ఎలాంటి సమస్య లేకుండా చూసుకోవాలని అధికారులకు మంత్రిగారు సూచించడం జరిగింది మరియు ఈ కార్యక్రమం అనంతరం ఇందిర మహిళా శక్తి కార్యక్రమం మహిళల చేతుల మీదుగా మంత్రులు మరియు శాసనసభ్యులు గారి చేతులమీదుగా ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ అయినటువంటి వల్లూరు క్రాంతి గారు మరియు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ గారు మరియు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మరియు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మరియు జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు , సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారు మరియు జిల్లాకు సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయంలోని అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ప్రజలు ఎల్లవేళలా పోలీసులకు సహాయ సహకారాలు అందించాలి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 21 : నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండలంలోని అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలు పోలీసులకు అందించాలని మోర్తాడ్ మండల నూతన ఎస్ ఐ విక్రమ్ భూపల్లి కోరారు. బుధవారం రోజున మోర్తాడ్ మండల నూతన ఎస్.ఐ.గా విక్రం భూపల్లి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన మోర్తాడ్ మండల ఎస్ ఐ విక్రం మాట్లాడుతూ పండగలను కలిసి, మెలిసి, కుల మతాలకతీతంగా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, వచ్చే పండగలను పురస్కరించుకొని, పండుగలు జరుపుకునే మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# మద్యం సేవించిన వాహనదారులకు జరిమానా

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి లి సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 08, మందికి ? 11,200/- వేల రూపాయల జరిమానాలి సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 08, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి ? 11,200/-వేల రూపాయల జరిమాన విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతు కుటుంబానికి అందించేవరకు రైతుల పక్షాన బి.ఆర్.ఎస్. పార్టీ అండగా ఉంటుంది



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 21 : ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ సీ.ఎం. రేవంత్ రెడ్డి పూర్తిస్థాయి లో రుణమాఫీ ప్రతి రైతు కుటుంబానికి అందించే వరకు, రైతులకు అండగా నిలిచి అవసరమైతే ఉద్యమాలను ఉదృతం చేసి రైతులకు రుణమాఫీ అందించే వరకు బి .ఆర్. ఎస్ .పార్టీ నాయకులు రైతులకు అండగా ఉంటారని నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల బి.ఆర్.ఎస్.పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా, బి.ఆర్.ఎస్. పార్టీ రైతు బంధు అధ్యక్షులు పర్స దేవన్న మోర్తాడ్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేకసమావేశం నిర్వహించి, అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో దేవుళ్ళపై సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేసి, రాష్ట్ర సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయి ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పటివరకు 30 శాతం రైతులకు మాత్రమే అందజేసి చేతులు దులుపుకున్నారని వారు ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీలో లేనిపోని అడ్డగోలు నిబంధనలు పెట్టి మరో 70 శాతం మంది రైతులు రుణమాఫీకి నోచుకోకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతులను మోసం చేసిందన్నారు. ఎలాంటి నిబంధనలేని రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సంపూర్ణంగా రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతు కుటుంబానికి చేయకుంటే రైతు పక్షాన బి.ఆర్.ఎస్. పార్టీ రైతులకు అండగా నిలిచి సంపూర్ణ రుణమాఫీ అయ్యేవరకు రైతులతో ప్రజాక్షేత్రంలో పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో మాజీ తాజా ఎంపీపీ శివ లింగు శ్రీనివాస్, మాజీ తాజా వైస్ ఎం.పీ.పీ. తోగేటి శ్రీనివాస్, జిల్లా నాయకులు గోపిడి సత్యనారాయణ, మండల నాయకులు మాజీ ఉపసర్పంచ్ తీగల సుభాష్, సందీప్, యూసుఫ్, రాజేశ్వర్, చిన్నారెడ్డి, భోగ ఆనంద్, శాస్త్రి, భూమారెడ్డి, దేవన్న, రాజేందర్, నవీన్, రోహిత్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో అభద్రత పోగొట్టేలా చర్యలు

**మొదటి పేజీ తరువాయి భాగం**

రామచంద్రన్, శైలజా రామయ్యార్, ఐ అండ్ పీఆర్ కమీషనర్ హనుమంత రావు తో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీతక్క..మహిళలపై దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు. మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నందున, వాటి కట్టడికి తమ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని తెలిపారు. మద్యం, మత్తు పదార్థాల బానిసలపై నిఘ పెంచుతామని వెల్లడించారు. అయితే ప్రాణాలో పోసే డాక్టర్లపై ఆసుపత్రుల్లోనే దాడులు జరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అన్ని ప్రభుత్వాలపై ఉందన్న మంత్రి...రాష్ట్రంలో డాక్టర్ల భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రుల్లో, మెడికల్ కాలేజీల్లో షీ టీమ్స్ గస్తీ పెంచుతామని తెలిపారు. పబ్లిక్ ప్లేసుల్లో, ఆసుపత్రుల్లో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామన్నారు. మహిళా భద్రత కోసం మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామని, అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు నియమిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే అంశాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.

అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధించేలా చర్యలు చేపాడుతామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన టీ సేఫ్ యాప్ మంచి ఫలితాలనిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. టీ సేఫ్ ద్వారా పోలీసులకు సమాచారం ఇస్తే మహిళలు గమ్యస్థానాలు చేరే వరకు వారి భద్రతకు ప్రభుత్వమే భరోసా కల్పిస్తుందని తెలిపారు. టీ సేఫ్ యాప్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని..ఈ యాప్ ను తమ రాష్ట్రాల్లో ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చినట్లు వెల్లడించారు. అయితే టీ సేఫ్ యాప్ కు మరింత ప్రచారం కల్పించేలా ఆర్టీసీ టికెట్ల వెనకాల, కూడల్లలో పోస్టర్లు, హోర్డింగ్ ల ద్వారా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆటోలు, క్యాబ్ ల్లో టీ సేఫ్ నెంబర్లతో కూడిన పోస్టర్లను తప్పని సరి చేస్తామన్నారు మంత్రి సీతక్క. మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను త్వరలో సీఎంకు సమర్పిస్తామన్నారు. అయితే మహిళా భద్రతపై మంత్రి సీతక్క నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న సభ్యులు తమ అభిప్రాయానలను వ్యక్త పరిచారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద మాట్లాడుతూ మహిళా భద్రత కోసం శాశ్వతంగా కొనసాగేలా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా కమిటీలు నిరంతరం పని కొనసాగేలా నిబంధనలు రూపొందించాలన్నారు. ప్రభుత్వ కార్యలయాల్లో మహిళా కమిటీలను 15 రోజుల్లో ఏర్పాటు చేయాలని...లేకపోతే చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. మహిళలు ఎలా నడుచుకోవాలి అన్నది కాదు...మహిళలను ఎలా గౌరవించాలో నేర్పించినప్పుడే మహిళా భద్రత సాధ్యపడుతుందన్నారు. బాయ్స్ కాలేజీల్లో తప్పనిసరిగా అవేర్నెస్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి మాట్లాడూతు మహిళను గౌరవించడంపై ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తామన్నారు. టీ సేఫ్ యాప్ పై మరింత ప్రచారం జరగాలన్నారు. పబ్లిక్ ప్లేస్సుల్లో తాను సేఫ్ అనే విధంగా మహిళలకు నమ్మకం కల్గించేలా తమ శాఖ ద్వారా చర్యలు తీసుకుంటామని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. ఉమెన్ సెఫ్టీ డీజీ శిఖా గోయల్ మాట్లాడుతూ మహిళలు పని ప్రాంతాల్లో ఎదుర్కుంటున్న సవాల్లను వివరించారు. మహిళా సేఫ్టీ కోసం ఏం చేస్తే బాగుంటుందో సూచించారు. సీనియర్ ఐఏఎస్ శైలజ రామయ్యార్ మాట్లాడుతూ..నైట్ డ్యూటీ గైడ్లైన్స్ రూపకల్పనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. పంచాయతి రాజ్ కమీషనర్ అనితా రామచంద్రన్ మాట్లాడుతూ..బాధితులకు దైర్యం కల్పించేలా మహిళా కమిటీలుతరచూ సమావేశం కావాలన్నారు. ఐఅండ్ పీఆర్ కమీషనర్ హనుమంత రావు మాట్లాడుతూ..పాఠశాలల్లో రోజు ఉదయం ప్రేయర్ తో పాటు అక్కా చెల్లెమ్మలను గౌరవిద్దాం అనే ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు.

# అసంపూర్ణ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి

**చినుకు వాడితే రాకపోకలకు అవస్థలు**

**వర్షం నీటి గుంతల్లో వరి నాటు వేస్తూ నిరసన**



మండల పరిధిలోని వెలికట్ట, ఆరెపల్లి గ్రామాల మధ్య రోడ్డు చిన్న వర్షం పడిందంటే చాలు చెరువును తలపిస్తుంది, ఈ రోడ్డుపైన కాలినడకన వెళ్లే ప్రజలే కాకుండా, సైకిల్ మోటార్లపై వెళ్తూ అనేక ప్రమాదాలకు గురయ్యారు. వెలికట్ట చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవాలన్నా కూడా ఇదే రోడ్డు వెంట ప్రయాణిస్తారు, స్కూళ్లకు విద్యార్థులను తీసుకువెళ్లే ఆటోలు, బస్సులు నిత్యం పదుల సంఖ్యలో వెళ్తూ వస్తూ ఉంటాయి. ఇంత ముఖ్యమైన రోడ్డుని ప్రభుత్వ అధికారులఅలసత్వం, కాంట్రాక్టర్ల అరసత్వం వల్ల సగం సగం పనులు జరిగి ఆగిపోయాయి. రోడ్డు పనులు పూర్తి చేసి వెంటనే ప్రజల ఇబ్బందులు తొలగించాలని వినూత్నంగా రోడ్డుపైన వరి నాటు వేస్తూ నిరసన తెలిపారు అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మాజీ అధ్యక్షులు అమ్ముల బాల్ నర్సయ్య. సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ జనగామ రోడ్డు నుండి వెలికట్ట, ఆరేపల్లి మీదుగా రాజీవ్ రహదారికి వరకు రెండు హై వేలను కలుపుతూ నిర్మించిన ఈ రోడ్డు పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కొండపాక మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు కొండపాక సమీకృత కార్యాలయాలకు కూడా ఇదే రహదారి వెంట వెళ్తారు కాబట్టి నిత్యం రద్దీగా ఉంటుంది, వెలికట్ట డబుల్ బెడ్ రూము లనుండి ఆరేపల్లి గ్రామ ప్రజలు ప్రతిరోజు నిత్యవసర వస్తువులు కొరకు వెలికట్టకు రావాల్సి ఉంటుందని ఇలాంటి సందర్భాల్లో వర్షం పడిందంటే టూ వీలర్స్ గాని, ప్రజలు గాని నడవలేక ప్రమాదాలకు గురవుతున్నారన్నారు, అధికారులు ప్రభుత్వం స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు లేనిపక్షంలో ప్రజలతో ఆందోళన కార్యక్రమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, పరుశరాములు, వంశీ, నీవాస్, సాయి,రాజశేఖర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నరు

# జూనియర్ డాక్టర్ను అత్యాచారం చేసి, హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలి.



ఆగస్టు 21.కలకత్తలోని ఆర్జీ కర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థినిని ఆగష్టు 9వ తేదీన అత్యంత దారుణంగా హింసించి, అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని నర్సంపేట లోని ఏఐఎఫ్టియు న్యూ అనుబంధ మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం పాల్గొని మాట్లాడుతూ కలకత్తాలోని ఆర్జి కర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో పీజీ రెండవ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థిని ఆగస్టు 9వ తేదీన అత్యంత దారుణంగా హింసించి అత్యాచారం చేసి హత్య చేయుడం జరిగినది. 36 గంటలపాటు డ్యూటీ చేసి, అర్థరాత్రి 2 గంటలకు భోజనం చేసి విశ్రాంతి కోసం వెళ్లిన ఆమెపై హాస్పిటల్ ఆవరణలోని సెమినార్ హాల్లోనే ఈ ఘోరమైన దురాగతానికి పాల్పడ్డారంటే మహిళల భద్రత ఎంత ప్రశ్నార్ధకంగా వుందో అర్ధమవుతుంది. నిరంతరం ప్రమాదాల అంచున ఎలాంటి రక్షణా లేని వాతావరణం మధ్య మహిళలు పనిచేస్తున్న కఠిన వాస్తవంతో పాటు, మహిళలకు ఎలాంటి రక్షణా కల్పించలేని పాలకుల, అధికార యంత్రాంగం యొక్క ఘోర వైఫల్యం మరొక్కసారి వెల్లడైంది. అత్యంత దారుణమైన స్థితిలో, శరీరంపై తీవ్ర గాయాలతో, బట్టలు లేకుండా వున్న ఆమె మృతదేహాన్ని చూసిన తర్వాత కూడా ఆ కాలేజీ ప్రిన్సిపాల్, పోలీసులు వాస్తవాల్ని పక్కదారి పట్టించేవిధంగా వ్యవహరించిన తీరు దుర్మార్గమైనది. క్షమించరాని నేరం. ఈ ఘటనలో నిందితుడు ఒక్కడే కాదని, తమ కుమార్తెపై సామూహిక అత్యాచారం జరిగిందని ఆమె తల్లిదండ్రులు కోల్ కతా హైకోర్టుకు తెలియజేశారు. ఆమెపై జరిగిన హింసాత్మక దాడి తీరు, పోస్టుమార్టం నివేదికలు ఈ విషయాన్ని రూఢిపరిచే విధంగానే వున్నాయని నిందితులను కఠినంగా శిక్షించాలని మళ్లీ ఎక్కడ ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు చింతం యాకన్న, రొట్టె శ్రీనివాస్, చిన్న పెళ్లి పోశాల్, గాదం రవి, ఇప్ప బాబు, ఏసు పతి, గడ్డం శ్రీనివాస్, ఐలన్న, బొల్లెన రమేష్, బద్రు, లింగన్న ,సది రవి, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు

# కోల్ కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి....

ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్

ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

జూనియర్ డాక్టర్ పై, హత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, పేర్కొన్నారు. ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంల బుధవారం సాయంత్రం బస్టాండ్ ఆవరణలోని గాంధీ విగ్రహం నుండి కూరగాయల మార్కెట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజన్ గౌడ్ మాట్లాడుతూ....కోల్కత్తా లో మహిళా డాక్టర్ పై అఘాయిత్యానికి పాల్పడి బాధ్యులను కఠినంగా శిక్షించా వెంటనే శిక్షించాలని అన్నారు మహిళా డాక్టర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. డాక్టర్లు దేవుళ్ళతో సమానమని, అన్న పదాన్ని మరచి పోయి ఒక వైద్యురాలు పై సభ్య సమాజం తలదించుకునేలా దాడి చేసి అతి క్రూరంగా అత్యాచారం చేయడం చాలా విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హరికిషన్ రావు ,శ్రీనివాసరావు , రాంబాబు, ఎం.లక్ష్మణ్, పూర్ణచంద్రరావు, శ్రీకాంత్, నజీర్, టి .నాగరాజు, వెంకట్ నారాయణ, సురేష్, టి.లక్ష్మణ్, సైదులు, రామారావు,గోపాల్, లింగయ్య,నరేష్, గోపి, నాగరాజు, శ్రీహరి,రామకృష్ణ, సత్యనారాయణ, సునీలు, కిట్టు, మజ్జుకర్ మజహార్, భారీ సంఖ్యలో నియోజకవర్గ జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ సీనియర్ సిటిజన్ దినోత్సవం



ముధోల్ మండల కేంద్రంలో ప్రపంచ సీనియర్ సిటిజన్ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిఐసిఐ బ్యాంక్ లో ఆధ్వర్యంలో సీనియర్ సిటీజన్స్ ఖాతాదారులకు ఘనంగా సన్మానించి వారిచే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంక్ సిబ్బంది సీనియర్ సిటీజన్స్ సూచనలు సలహాలను తీసుకొని ముందుకు సాగుతామని బ్యాంక్ మేనేజర్ జాధవ్ సత్యనారాయణ తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు**



ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు చాటుకున్నారు. రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన చినపెల్లి రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎవరికి తోచినంత వారు ఆర్థిక సహాయం అందించాలని పిలుపునిచ్చారు. స్పందించిన కాలనీ వాసులు తలకొంత నగదును అందించారు. ఇలా సమకూరిన రూ. 6500 నగదును రమేశ్ అంత్యక్రియల సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు బుధవారం అం దజేశారు. మృతునికి భార్యతోపాటు కుమారుడు, కూతురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పెండ్లి వెం కన్న, పెండ్లి రవీందర్, రాకేష్, వరుణ్, కుమార్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారిని





నిజాంసాగర్ మండలంలోని టిజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ / జేసీ ఎస్టి గురుకుల పాఠశాల ల గురుకుల హాస్టల్ మరియు ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ ను అచ్చంపేట మోడల్ స్కూల్, బాలికల హాస్టల్ ను అచ్చంపేట మరియ బిసి సోషల్ వెల్ఫేర్ హాస్టలలు నిజాంసాగర్,

కేజీవీబీ బాలికల పాఠశాల నిజాంసాగర్ ను మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఎంపీడీవో పాఠశాలలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం హాస్టల్లోని విద్యార్థి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనము వసతులు కల్పించాలని ఆదేశించారు. శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలం కావడంతో అంటువ్యాధులు వారిని పడకుండా విద్యార్థులకు పలు జాగ్రత్తలు తెలియజేయాలని ఆదేశించారు. కేజీవిపి పాఠశాల నిజాంసాగర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులు తొందరగా పూర్తి చేయాలని ఆమె నిర్వాహకులను ఆదేశించారు.

# పేదలకు సేవకార్యక్రమాలు చేపట్టడమే ఉప్పల ట్రస్టు లక్ష్యం

**ఉచిత వైద్య శిబిరం విజయవంతం**

**ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



మారుమూల గ్రామిణ ప్రాంతాలలొ నివసిస్తున్న పేద ప్రజల కు సేవలందించడమే ఉప్పల ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు వర్షాకాలం సీజన్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఉప్పల డాక్టర్ అఖిల్ మరియు కామినేని హాస్పిటల్ వారి సౌజన్యం ఆధ్వర్యంలో 461 మంది రోగులకు జనరల్ మరియు బిపి షుగర్ పరీక్షలు చేసి జలుబు దగ్గు గొంతు నొప్పి వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన రోగులకు 461 మంది కి మందులు అందజేయడమే కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీజనల్ వ్యాధులు రక్షించుకోవలని వైద్యులు తెలిపారులి ఈ కార్యక్రమంలోలితలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ గారు, గ్రామ మాజీ సర్పంచ్ %జూ%. సంగీత శ్రీనివాస్ యాదవ్ గారు, రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ముజిబుర్ రహ్మాన్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మాజీ ఎంపీటీసీ అంబాజీ, %ూాజూ% చైర్మన్ కోన రవికుమార్, సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్, నాయకులు నరేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, లక్ష్మీ నారాయణ గౌడ్, తదితరులున్నారు

# ఐసిడిఎస్ సిడిపిఓ ను సన్మానించిన హనుమకొండ సీనియర్ సిటిజన్స్.




నర్సంపేట ఐసిడిఎస్ సిడిపిఓ గా బదిలీపై వచ్చున మధురమని నర్సంపట రైతు వదకలో సీనియర్ సిటిజన్స్ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, మొమెంటో అందించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు దామెర నర్సయ్య, ప్రధాన కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలో జిల్లా సంక్షేమ అధికారిగా ఉన్న సమయంలో మధురిమ సీనియర్ సిటిజన్స్ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారని, ఎలాంటి కార్యక్రమాలు విజయవంతం కావాలన్నా వారు చాలా పట్టుదలతో కార్యక్రమాలు చేశారని, అలాంటి ఆఫీసర్ దూరం కావడం కొంత బాధగా ఉన్నా వారి సేవలు వరంగల్ కు కూడా అందుతున్నందుకు సంతోషపడుతున్నామని కొనియాడారు. హన్మకొండ నుండి నర్సంపేట వరకు వచ్చి తనను కలిసినందుకు సిడిపిఓ మధురిమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ హన్మకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దామెర నర్సయ్య, తేరాల యుగంధర్, జిల్లా నాయకులు రాజేందర్, యాదగిరి, సాంబయ్య, సత్యనారాయణ, హేమలత, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కార్తీక్, సూపర్వైజర్స్ రమాదేవి, ఝాన్సీ, మాధవి, పోషణ అభియాన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీలత, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, ప్రాజెక్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొట్టె.రాధ, బత్తిని శిరీష కోశాధికారి పల్లెపాటి రాణి, రమాదేవి, నాగమణి, సెక్టార్ లీడర్లు అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telangankeratamnewspaper@gmail.com https://telanganakeratam.net